నేడే శాసనమండలి ఎన్నికలు

ఉదయం 8నుంచి సాయంత్రం 4గంటల వరకు పోలింగ్

జిల్లాలో పట్టభద్రుల ఓటర్లు 86,941మంది - ఉపాధ్యాయ ఓటర్లు 6,132 మంది

విశాలాంధ్ర-తొట్టంబేడు: శాసనమండలి మండలి ఎన్నికలకు సర్వం సిద్ధం చేశారు. సోమవారం ఉదయం 8గంటల నుంచి సాయంత్రం 4గంటల వరకు పోలింగ్ జరుగనుంది. పోలింగ్ ప్రక్రియకు సంబంధించి జిల్లా ఎన్నికల అధికారి నియమాలు, సూచనలు చేశారు. పోలింగ్ సిబ్బంది ఉదయం 6గంటలకు తమకు కేటాయించిన పోలింగ్ కేంద్రాల్లో సిద్ధంగా ఉండాలి. ఉదయం 7 గంటల లోపు ఏజెంట్లకు ఆథరైజేషన్ లెటర్ పరిశీలించి ఏజెంట్ పాసులు మంజూరు చేయాలి. ఇక ఉదయం 7.30 గంటలకు బ్యాలెట్ బాక్సులను సిద్ధం చేసి పోలింగ్ ఏజెంట్ల సమక్షంలో సీల్ వేయాలి. ఆ సమయానికి ఏజెంట్లు అందుబాటులో లేకుంటే పీవో, ఏ పీ వో పూర్తి చేయాలి. ఉదయం 7.58 కి పీవో పోలింగ్ డిక్లరేషన్ చదివి వినిపించి... అందులో ఏజెంట్ల సంతకాలు తీసుకొని 8గంటలకు పోలింగ్ ప్రక్రియ ప్రారంభించాలి. ప్రతి పోలింగ్ బూత్ లోనూ రెండు కంపార్ట్ మెంట్లు ఏర్పాటు... ఓటు వేయు విధానం పోలింగ్ కేంద్రాల వద్ద ప్రదర్శించాలి. ఎన్నికల కమిషన్ ప్రత్యేక ఆదేశాల మేరకు ఓటర్ కార్డు ఉన్న ఓటరు తప్పనిసరి ఓటర్ కార్డును , ఓటర్ స్లిప్పును తీసుకురావాలి. ఓటర్ కార్డు మంజూరు కాని వారు తప్పనిసరి ఓటర్ స్లిప్పు తో పాటు ఎన్నికల కమిషన్ సూచించిన పది రకాల గుర్తింపు కార్డులలో ఫోటో ఐడి కార్డు తప్పని సరిగా తీసుకు రావాలి. పీవోలు, ఏఎస్ డీ లిస్టు ఓటర్లను జాగ్రత్తగా పరిశీలించి అనుమతించాలి. సాయంత్రం 4 గంటలకు పోలింగ్ ముగిశాక ఏజెంట్ల సమక్షంలో బ్యాలెట్ బాక్స్ సీలు వేసి పేపర్ సీల్ పై ఏజెంట్ల సంతకాలు ఉండాలి. బ్యాలెట్ బాక్స్ లను ఆయా రెవిన్యూ డివిజన్ పరిధిలో రిసెప్షన్ సెంటర్లకు చేర్చి... పీవో డైరీ , ఫారం-16 రెండు కాపీలు ఉండేలా చూడాలి. రిసెప్షన్ సెంటర్ కు అన్ని పోలింగ్ కేంద్రాల నుంచి బ్యాలెట్ బాక్స్ లో అందిన తర్వాత చిత్తూరు స్ట్రాంగ్ రూమ్ కి ప్రోటోకాల్ ప్రకారం తరలించాలి. స్ట్రాంగ్ రూమ్ లో బ్యాలెట్ బాక్స్ తో పాటు ఫారం-16 ఉంచాలి. అందులో అన్ని వివరాలు ఉంటాయి. పీవో డైరీ, ఇతర ఫారాలు పూరించేటప్పుడు దిద్దడం కొట్టివేయడం ఓవర్ రైటింగ్ ఉండరాదు. ప్రశాంతంగా ఓటింగ్ నిర్వహణకు అధికారులు సమాయత్తం కావాలి.

సి వి ఎస్ ఆర్ జూనియర్ కళాశాలలో ఘనంగా ఫేర్వెల్ డే వేడుకలు

విశాలాంధ్ర-చిట్టమూరు: మండల పరిధిలోని మల్లాంలోని సి వి ఎస్ ఆర్ జూనియర్ కళాశాల నందు ఆదివారం ద్వితీయ సంవత్సరం విద్యార్థులు ఘనంగా ఫేర్వెల్ డే నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన కళాశాల కరస్పాండెంట్ పెమ్మిరెడ్డి శ్రీనివాసరెడ్డి విద్యార్థులతో కలిసి కళాశాల ప్రాంగణంలో సరస్వతీ పూజ నిర్వహించారు అనంతరం విద్యార్థులు పలు సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కళాశాల కరస్పాండెంట్ పెమ్మిరెడ్డి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ మల్లాంలో సి వి ఎస్ ఆర్ జూనియర్ కళాశాలను ప్రారంభించినది మొదలుకొని కళాశాల నందు చదువుకున్న ఎంతోమంది విద్యార్థులు మంచి క్రమశిక్షణ కలిగిన విద్యార్థులుగా పోటీ తత్వంలో తమ ప్రతిభను చాటుకుంటూ ముందుకు దూసుకెళ్లి నేడు దేశ,విదేశాలలో కీలకమైన ఉద్యోగాలు చేస్తున్నారని అలాంటి కళాశాలలో మీరు చదువుకోవడం మీ అదృష్టంగా భావించాలని మీరు క్రమశిక్షణతో మెలిగి ఉన్నత చదువులు చదువుకొని పోటీ ప్రపంచంలో ముందుకు సాగాలని మీరు ఎక్కడికి వెళ్ళినా ఎంత పెద్ద స్థాయిలో ఉన్న కళాశాల ప్రతిభను మరిచిపోవద్దని రానున్న పరీక్షలలో మంచి మార్కులు సాధించి కళాశాలకు మంచి పేరు తీసుకుని రావాలని ఆయన అన్నారు. అనంతరం కళాశాల ప్రిన్సిపాల్ బాబు మాట్లాడుతూ జీవితంలో విద్యార్థులు ఉన్నత స్థితికి చేరాలన్న ఆ స్థాయిలో ఆదర్శంగా నిలవాలన్న విద్యార్థులకు క్రమశిక్షణ చాలా అవసరమని అలాంటి క్రమశిక్షణతో కూడిన విద్యను అందించడంలో సి వి ఎస్ ఆర్ జూనియర్ కళాశాల గత 33 మూడు సంవత్సరాలుగా విశేషంగా కృషి చేస్తుందని ఆయన అన్నారు కళాశాలలో విద్యార్థులుగా కాకుండా తమ బిడ్డలగ తమ కుటుంబ సభ్యులుగ తన వద్ద విద్య బుద్ధులు నేర్చుకొని ఈరోజు మీరు కాలేజీని వదిలి వెళుతుంటే తమకు ఎంతో బాధగా ఉందని మీరు ఎక్కడ ఉన్నా ఆ భగవంతుడు మీకు ఆయురారోగ్యలు,అష్టైశ్వర్యాలు ప్రసాదించి ఉన్నత స్థితిలో ఉంచాలని కోరుకుంటున్నట్లు ఆయన అన్నారు అనంతరం 2021-23 సంవత్సరము నకు కళాశాల ఫస్ట్ వచ్చిన విద్యార్థులకు అదేవిధంగా సబ్జెక్ట్ వారీగా ఫస్ట్ వచ్చిన విద్యార్థులకు కళాశాల అధ్యాపకులు బహుమతి ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ తనయుడు శ్రావణ్ కుమార్ రెడ్డి కళాశాల అధ్యాపకులు,విద్యార్థులు,సిబ్బంది ఉన్నారు.

ఘనంగా వైసిపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర-వెంకటగిరి: వెంకటగిరి నియోజకవర్గ సమన్వయకర్త నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో వెంకటగిరిలోని నేదురుమల్లి నివాసంలో వైయస్సార్ సిపి పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా లి భారీ కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు ముందుగా వైయస్ రాజశేఖర్ రెడ్డి గారి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగాలి నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డ మాట్లాడుతూకులం మతం ప్రాంతం పార్టీ భేదం చూడకుండా అందరినీ సమానంగా చూసే నాయకుడు మన సీఎం జగన్ మోహన్ రెడ్డి జగన్ మోహన్ రెడ్డి నాయకత్వములో రాష్ట్రం మరింత అభివృద్ధి పదవులను అధ్యధికంగా బీసీ అభ్యర్థులకు కేటాయించిన ఏకైక నాయకుడు మన సీఎం జగన్ మోహన్ రెడ్డిబీసీ అంటే బ్యాక్ వార్డ్ కాదు బ్యాక్ బోన్ అని నిరూపించిన నాయకుడు మన సీఎం కరోనా సమయం లో కూడా సంక్షేమ పథకాలను అందించిన ఏకైక నాయకుడు మన సీఎం లిమాటలు కాదు అభివృద్ధిని చేతల్లో చూపించే నాయకుడు మన సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి అనంతరం భారీ కేక్ ని కట్ చేయడమైనది ఈ కార్యక్రమం నందు నియోజకవర్గ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు

ఎమ్మెల్యే కార్యాలయంలో ఘనంగా పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర-సూళ్లూరుపేట: వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భగా సులూరుపేట లోని ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య కార్యాలయంలో ఘనంగా సంబరాలు చేసుకొన్నారు. ముందుగా వైఎస్సార్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించిన సులూరుపేట శాసనసభ్యులు కిలివేటి సంజీవయ్య పార్టీ జెండా ఎగురవేశారు. అనంతరం కేకు కట్ చేసి కార్యకర్తలకు పంచిపెట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుట్రలు, కుతంత్రాలకు ఎదురొడ్డి రాజన్న రాజ్యమే లక్ష్యంగా ప్రజా సంక్షేమం కోసం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఉద్భవించిందని సంక్షేమ పాలన అందిస్తూ ప్రతిపక్షాల కుట్రలను, సవాళ్ళని అదిగమిస్తూ బడుగు బలహీన వర్గాలకి రాజ్యాధికారం కల్పిస్తూ నేటితో 12 వసంతాలు పూర్తి చేసుకొని 13వ వసంతం లోకి అడుగెడుతున్న సందర్భంగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జగన్మోహన్ రెడ్డి గారికి మరియు పార్టీ నాయకులకు,కార్యకర్తలకు శుభకాంక్షలు తెలియజేసారు. మరో 30 సంవత్సరాలపాటు ఇదే సంక్షేమ పాలన కొనసాగాలని ఆకాంక్షిస్తున్న అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కళ్ళత్తూరు శేఖర్ రెడ్డి, అయితా శ్రీధర్, గోగులు తిరుపాలు, తుపాకుల ప్రసాదు, పముజల విజయలక్ష్మి, రామకృష్ణారెడ్డి, వాయులూరు రాజా, తదితరులు పాల్గొన్నారు, కార్యకర్తలు జై జగన్ నినాదాలతో హోరెత్తించారు.

విశ్వచందన్ రెడ్డిని అభినందించిన గద్దర్

విశాలాంధ్ర-తిరుపతి: తిరుపతి లోని గందమనేని శివయ కృష్ణా రెడ్డి భవన్ నందు ఆదివారం నాడు జరిగిన బహుజన సాహిత్య అకాడమీ 6వ సౌత్ ఇండియా కాన్ఫరెన్స్ కు అతిధిగా విచ్చేసిన విశ్వం విద్యా సంస్థల అకడమిక్ డైరెక్టర్ ఎన్.విశ్వ చందన్ రెడ్డి ని ముఖ్య అతిథిగా హాజరైన ప్రముఖ కవి, రచయిత, గాయకుడు గద్దర్ మరియు బీ.ఎస్.ఏ. జాతీయ అధ్యక్షుడు నల్ల రాధా కృష్ణ ఘనంగా సన్మానించి అభినందించారు.

రాలుతున్న మామిడి పూత

అన్నదాతలవెత మారని తల రాత

విశాలాంధ్ర - బుచ్చినాయుడు కండ్రిగ : సంవత్సరానికి ఒకసారి పండించి ప్రతి ఒక్కరకి నోరూరించే పంట మామిడి, మామిడిని పండిస్తున్న రైతులు భిన్నమైన పరిస్థితులు ఎదుర్కొంటున్నారు. మండలంలో ఉద్యానవన రైతులు ఆసక్తి కలిగిన వారు సుమారు 11 వందల ఎకరాలలో మామిడి తోటలు ఉన్నాయి, ఉద్యానవన శాఖ అధికారులు మామిడి రైతులకు మాత్రం ఎలాంటి సూచనలు సలహాలు ఇచ్చిన దాఖలాలు ఈ ఏదాది కనపడటం లేదు మామిడి తోటలలో ఇప్పటికే రావాల్సిన పూతలు లేక దిగులు చెందుతున్నారు. అలాగే పూత దశలోనే కాయ రాలడంతో మామిడి తోటల్లో ఇటు పూతలు లేక అటు పిందలు లేక మామిడి కాపు వస్తుందా రాదా అని ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికి 20 శాతం మామిడి తోటల్లో పూత రాలడంతో పాటుగా తెగుల్ల బెడదతో ఉన్న పూతకి తెగులు వస్తుండడంతో రైతన్నలు దిగాలు చెందుతున్నారు. మామిడి'కి శాపంగా మారిన వాతావరణం సరైన చర్యలు చేపట్టకుంటే నష్టపోయే ప్రమాదం వాతావరణ మార్పులు.. 'ఫలరాజం'పై పగబట్టాయి. డిసెంబర్‌లో మొదలైన చలి, సంక్రాంతికి చుట్టుముట్టిన పొగ మంచు.. మామిడి తోటలపై తీవ్ర ప్రభావం చూపాయి. ఇప్పటికే పూత ఆలస్యం కావడంతో పాటు, వచ్చిన పిందెలు కూడా రాలిపోతున్నాయి. ఉష్ణోగ్రతల్లో హెచ్చు తగ్గులు వల్ల పలు రకాల తెగుళ్లు సోకుతున్నాయి. ఈ పరిస్థితులన్నీ మామిడి రైతుకు కంటి మీద కునుకు లేకుండా చేస్తున్నాయి. ఈ సమయంలో 'పూత, పిందె'ను కాపాడుకోకుంటే..తీవ్రంగా నష్టపోయే అవకాశాలు ఉన్నాయి.'మామిడి' దిగుబడిపై గంపెడాశలు పెట్టుకున్న రైతులకు నిరాశే మిగిలేలా ఉంది. పూత, పిందెకట్టే సమయంలో వాతావరణంలో చోటు చేసుకున్న అనూహ్య మార్పులు, తోటలపై తీవ్ర ప్రభావం చూపాయి. సాధారణంగా డిసెంబర్ ఆఖరు వారంలోనే మామిడిలో పూత రావాల్సి ఉన్నది. కానీ, ఇప్పటికీ సగానికిపైగా చెట్లు మొగ్గ కూడా కట్టకపోవడంతో దిగుబడిపై తీవ్ర ప్రభావం చూపనున్నది. చలి తీవ్రతలో హెచ్చుతగ్గులు, వాతావరణ మార్పులు, పొగమంచు వల్లే పూత రావడం,ఆలస్యమవుతున్నదని మామిడిలో పూత రావడానికి, పిందెలు రాలకుండా ఉండటానికి తీసుకోవాల్సిన చర్యలను వివరిస్తున్నారు.సూక్ష్మపోషకాల వలన రైతు వినియోగం మామిడిలో పూత, పిందెలు బాగా రావడానికి జింక్, బోరాన్‌లాంటి సూక్ష్మపోషకాలు సహకరిస్తాయి. ఆకుల్లో పచ్చదనం వృద్ధి చెందేందుకు జింక్ దోహదపడుతుంది. జింక్ లోపించిన మొక్కల్లో ఆకులు చిన్నగా మారి, రెమ్మల ఎదుగుదల మందగిస్తుంది. ఫలితంగా మొక్కలు బలహీనపడతాయి. దీంతో పూత రాదు. ఇక బోరాన్.. మామిడి పూత, పిందె రావడానికి సాయపడుతుంది. పూగుత్తుల్లో పిందెకట్టే ద్విలింగ పుష్పాలు అధికంగా రావడానికి దోహదపడుతుంది. పూర్తిస్థాయిలో ఫలదీకరణ జరిగి, పిందెలు అధికంగా ఏర్పడటానికి బోరాన్ ఉపయోగపడుతుంది. బోరాన్ లోపించిన చెట్లలో పిందె రాలడం ఎక్కువగా కనిపిస్తుంది. కాయలపై బుడిపెలు రావడం, బంక కారడం, పగుళ్లు ఏర్పడటం లాంటి లక్షణాలు కూడా ఉంటాయి. దీనిని నివారించడానికి జింక్, బోరాన్ ఉండే సూక్ష్మ పోషకాల మిశ్రమాన్ని మామిడి చెట్లపై పిచికారీ చేయాలి.పూత ఆలస్యమైన తోటల్లో పూమొగ్గలను ఉత్తేజపరిచేందుకు.. లీటర్ నీటిలో 10 గ్రా. మల్టీ కె (పొటాషియం నైట్రేట్), 5 గ్రా. యూరియా చొప్పున కలిపి, రెమ్మలు తడిచేలా పిచికారీ చేయాలి. యూరియా, మల్టీ కెలోని నత్రజని, పొటాష్ కలిసి పూమొగ్గలను ఉత్తేజపరుస్తాయి. పూత బాగా రావడంతోపాటు పిందె కట్టడానికి, కాయలు నాణ్యంగా ఎదగడానికీ సహకరిస్తాయి.పిందె రాలడాన్ని అరికట్టడానికి 10 లీటర్ల నీటిలో 2మి.లీ. ప్లానోఫిక్స్ కలిపి పూరెమ్మలు మొత్తం తడిచేలా పిచికారీ చేయాలి.వర్షాభావంతో ఎరువులు వేయలేకపోయిన రైతులు, పిందె దశలో అరకిలో యూరియా, అరకిలో పొటాష్ వేసుకోవాలి.నీటి వసతి లేనట్లయితే, 15 రోజుల వ్యవధిలో ఒక శాతం యూరియా ద్రావణాన్ని పిచికారీ చేయాలి.పూత ఆలస్యమైన తోటల్లో, కాయ పెరుగుదల సమయంలో డ్రిప్ ద్వారా నీరు అందించాలి.తెగుళ్ల వలన రైతులకు తీవ్రమైన నష్టం వాటిలో విధంగా తెగుళ్ల చోటు చేసుకుంటున్నాయి జనవరి, ఫిబ్రవరిలో చలి తీవ్రత వల్ల తోటల్లో తెగుళ్లు, చీడపీడల ఉధృతి పెరిగింది. తేనెమంచు, బూడిద తెగులు, రసంపీల్చే పురుగులు కనిపిస్తున్నాయి. ఇవి పూత, పిందె, కాయ దశల్లో చెట్లను ఆశించి, ఎక్కువగా నష్టపరుస్తాయి. ప్రస్తుతం మామిడి పంటలో తేనెమంచు పురుగు, తామర పురుగులు, బూడిద తెగులు ఉధృతి ఎక్కువగా ఉన్నది. నివారణ చర్యలు చేపట్టడం ద్వారా అధిక దిగుబడులు సాధించవచ్చు.తేనెమంచు పురుగు.ఈ పురుగులు పుష్ప గుచ్ఛాలు, పూలు, పిందెల నుంచి రసాన్ని పీలుస్తాయి. దీనివల్ల పూత, పిందె రాలిపోతాయి. ఇవి విసర్జించిన తేనెలాంటి తియ్యని పదార్థంపై, కొన్ని రకాల శిలీంద్రాలు పెరుగుతాయి. తోటల్లో కలుపు ఎక్కువగా, వాతావరణం మబ్బుగా ఉండి, గాలిలో తేమ శాతం ఎక్కువగా, ఉష్ణోగ్రత తక్కువగా ఉన్నప్పుడు ఈ పురుగు ఉధృతి ఎక్కువ.నివారణ : లీటర్ నీటిలో 1 మి.లీ. ల్యాండసైహలొత్రిన్ లేదా 2.5మి.లీ. మోనోక్రోటోఫాస్ చొప్పున కలిపి పూత మొదలయ్యే, పిందెలు తయారయ్యే సమయాల్లో పూత ఆకులతోపాటు మొదళ్లు, కొమ్మలపైనా పిచికారీ చేయాలి. అయితే, పూత పూర్తిగా విచ్చుకోకముందే ఈ ద్రావణాన్ని పిచికారీ చేయాలి. మొగ్గదశలో ఉన్న తోటల్లో తేనెమంచు పురుగులు కనిపిస్తే.. లీటర్ నీటిలో 0.5మి.లీ. కాన్ఫిడార్ లేదా 0.5గ్రా. థయోమిథాక్సామ్ (అక్టారా) కలిపి పిచికారీ చేయాలి. తోటలో నీరు నిల్వ లేకుండా చేయడం ద్వారా వీటి ఉధృతిని తగ్గించవచ్చు.తామర పురుగులు మామిడి పూత, కాయల నుంచి తామర పురుగులు రసాన్ని పీలుస్తాయి. రెండు మిల్లీ మీటర్ల పొడవుండి కొత్త చిగురు వచ్చే దశలో ఆకులపై అసంఖ్యాకంగా చేరుతాయి. ఆకులను గోకి, రసాన్ని పీల్చివేస్తాయి. దీంతో చిగురు ఆకులు చిన్నవిగా మారి, ఆ తర్వాత రాలిపోతాయి. పుష్ప గుచ్ఛాలు, పిందెలపైన చర్మాన్ని గీకి రసం పీలుస్తాయి. ఫలితంగా వక్క రంగులో చర్మం బీటలుబారి, రాతి మంగు ఏర్పడుతుంది. కాయ నాణ్యత దెబ్బతింటుంది.నివారణ : తామర పురుగుల నివారణ కోసం.. పిందెలు ఎదిగే (నల్ల పూత) దశలో లీటర్ నీటిలో 1.5మి.లీ. టర్మిడాల్ కలిపి పిచికారీ చేయాలి. పూమొగ్గ (తెల్ల పూత) దశలో ఉన్నట్లయితే లీటర్ నీటిలో 1మి.లీ. ల్యాండసైహలోత్రిన్ కలిపి పిచికారీ చేసుకోవాలి.బూడిద తెగులురాత్రి సమయంలో చలి, పగటి పూట వేడి వాతావరణం వల్ల బూడిద తెగులు విజృంభిస్తుంది. పూత, పిందెలపై తెల్లని పొడిలాంటి బూజు ఏర్పడుతుంది. చివరికి పూలు, పిందెలు రాలిపోతాయి.నివారణ : లీటర్ నీటిలో 3గ్రా. నీటిలో కరిగే గంధకం (సల్ఫర్) లేదా 2మి.లీ. హెక్సాకొనజోల్(కాన్టాఫ్ ప్లస్) కలిపి పిచికారీ చేయాలి. కవర్లు కట్టుకోవడం వలన చాలా ఉపయోగాలు ఉన్నాయి 'మామిడి'లో దిగుబడిని పెంచడానికి 'కాయలకు కవర్' కట్టడం మంచి పద్ధతి. కవరు కట్టడం వల్ల కాయలు అధిక బరువు పెరగడంతోపాటు చీడపీడల నుంచి రక్షణగా ఉంటుంది. చెట్టుపై ఉన్న మామిడి కాయ కోడిగుడ్డు సైజులో ఉన్నప్పుడే.. ఒక్కో కాయకు ఒక్కో కవర్ కట్టాలి. అంతకుముందే కాయలను గుడ్డతో శుభ్రంగా తుడవాలి. కాయ కిందిభాగం నుంచి తొడిమ పైభాగంలో 3 సెంటీమీటర్ల పైన కవర్‌ను కట్టాలి. దీనివల్ల తొడిమ వద్ద నల్లగా మసిపట్టడం, పురుగు పట్టడం, సొనకారడం లాంటివి నిరోధించవచ్చు. గాలిదుమారం వచ్చినప్పుడు కాయ రాలకుండా ఉంటుంది. వడగండ్ల వానతో కాయ పాడవదు. కాయలకు పురుగు మందులు పిచికారీ చేయాల్సిన అవసరం కూడా ఉండదు. చెట్టు మీదనే సహజసిద్ధంగా పండుతాయి.

మామూలు కాయ కంటే అదనంగా 100 గ్రాముల వరకూ బరువు పెరుగుతుంది.ఇదే కీలకం..ప్రస్తుత పూత, పిందెలు వచ్చే కీలక దశలో సరైన జాగ్రత్తలు తీసుకుంటే, అధిక దిగుబడులు పొందవచ్చు. వాతావరణ మార్పుల వల్ల మామిడికి పలు రకాల తెగుళ్లు సోకుతున్నాయి. వీటి నివారణకు సమగ్ర సస్యరక్షణ చర్యలు చేపట్టాలి. మామిడి పూత, కాయ నాణ్యత, మెరుగుపరచడానికి స్థూల పోషకాలతోపాటు జింక్, బోరాన్, మాంగనీస్, ఐరన్‌లాంటి సూక్ష్మ పోషకాల అవసరం ఉన్నా వివరించేవారు కరువయ్యారు, అవసరాన్ని బట్టి ఆయా పోషకాల మిశ్రమాలను పిచికారీ చేయాలి, మామిడి తోటల్లో పూత సమయం, కాయ దశే అత్యంత ముఖ్యమైనది. ఇప్పుడు అప్రమత్తంగా లేకుంటే, దిగుబడిపై తీవ్ర ప్రభావం పడుతుంది. పూత, పిందె రాలకుండా సరైన జాగ్రత్తలు పాటించాలి. డిసెంబర్, జనవరి నెలల్లో చలి తీవ్రత వల్ల పూత రావడం ఆలస్యమైంది. వచ్చిన పిందెలు కూడా రాలిపోతున్నాయి. ఈ సమస్య నుంచి గట్టెక్కేందుకు కావాల్సిన సూక్ష్మపోషకాలను ఎప్పటికప్పుడు అందిస్తూ ఉండాలి. చలి, అకాల వర్షాలతో చీడపీడలు ఆశిస్తున్నాయి. ప్రస్తుతం తేనెమంచు, బూడిద తెగులు, తామర పురుగు, పురుగు రకరకాల చిగుళ ్ళ కనిపిస్తున్నప్పటికీ రైతులకు అవగాహన కల్పించే ఉద్యాన శాఖ అధికారులు కనబడకపోవడం శోచనీయం రైతులు వాపోతున్నారు ఆందోళన చెందుతున్నారు .

మంత్రి కార్యాలయంలో వైకాపా ఆవిర్భావ దినోత్సవ సంబరాలు

విశాలాంధ్ర-పుత్తూరు: నగరిలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ 13వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను పర్యాటక శాఖ మంత్రి ఆర్కే రోజా ఘనంగా నిర్వహించారు. విశాలాంధ్ర పుత్తూరు టౌన్ నగిరి నియోజకవర్గంలోని ఆదివారం ఉదయం దివంగత వైయస్ రాజశేఖర్ రెడ్డి కాంస్య విగ్రహానికి పూలమాలలు వేసి నగరి మున్సిపల్ మరియు మండల నాయకుల సమక్షంలో కేక్ కట్ చేశారు మంత్రి రోజా మినిస్టర్ క్యాంప్ కార్యాలయంలో జరిగిన పార్టీ 13వ ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమానికి నగిరి మున్సిపల్, రూరల్ నాయకులు హాజరయ్యారు.పార్టీ జెండాను రెపరెపలాడించిన కార్యకర్తలకి అభిమానులకి నాయకులకు అధినేత జగన్మోహన్ రెడ్డికి వైకాపా పార్టీ 13 ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు మంత్రి రోజా కేంద్ర స్థాయిలో అధినేతలకి ఎదురెళ్లి స్థాపించిన పార్టీ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ వైయస్సార్ జ్ఞాపకాలు, ఆశయాల తగ్గట్టు పరిపాలన అందించాలన్న దృఢ సంకల్పంతో జగన్మోహన్ రెడ్డి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని స్థాపించడం జరిగిందన్నారు జైల్లో కేసులు పెట్టి తనపై కత్తులతో దాడి చేసి ఎన్ని అడ్డంకులు సృష్టించిన అవమానాలను సైతం చిరునవ్వుతో స్వీకరించి నిలబడ్డాడు కాబట్టే 151 సీట్లతో ఆయనను రాష్ట్ర ప్రజలు ముఖ్యమంత్రిని చేశారన్నారు కేంద్ర పెద్దల సైతం అందరిచే శభాష్ అనిపించుకున్న మన పార్టీ అధ్యక్షు డు మన ముఖ్యమంత్రి అవ్వడం మన అదృష్టం అన్నారు. ఎంతోమంది నాయకులు వస్తుంటారు ,పోతుంటారు కానీ చరిత్రలో నిలిచేది ,గెలిచేది గుర్తుంచుకునేది మన జగనే అని మంత్రి రోజా అన్నారు.రాజకీయానికి రాజసం నాయకత్వానికి నిలువుటద్దం మన జగనన్న అప్పుల్లో ఉన్న రాష్ట్రాన్ని అభివృద్ధి వైపు పరుగులు తీస్తూ రాష్ట్రాన్ని నెంబర్ వన్ స్థానంలో నిలబెట్టారు జగనన్న అని తెలిపారు మన రాష్ట్రం అన్నిట్లో ముందుంది కాబట్టే ఈరోజు అదాని జిందాల్ అంబానీ పలు సంస్థల ప్రతినిధులు జగనన్న మీద భరోసాతో ఆంధ్రప్రదేశ్కు రావడమే కాకుండా రాష్ట్ర అభివృద్ధిలో భాగస్వాములు అవుతామని చెప్పడం జగనన్న పరిపాలనకు నిదర్శనం పార్టీలో ఉన్న మనకందరికీ గర్వకారణం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ దేశంలోనే అతిపెద్ద నాలుగవ పార్టీగా అవతరించిందని చెప్పాలంటే అది జగనన్న నాయకత్వమే కాబట్టి జగనన్నకు సెల్యూట్ చేస్తున్నా అని మంత్రి రోజా తెలిపారు అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పరిపాలన అందిస్తున్న జగనన్న నాయకత్వంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ 12 సంవత్సరాలు పూర్తి చేసుకుని 13వ సంవత్సరంలోకి అడుగుపెడుతున్న శుభ సందర్భంగా నాయకులు కార్యకర్తలు ప్రతి ఒక్కరు పార్టీగా అండగా ఉండాలి. మన రాష్ట్రం అభివృద్ధి పదంలో పరుగులు తీసే విధంగా పనిచేయాలని నాయకులు కార్యకర్తలు ఉద్దేశించి దిశా నిర్దేశం చేశారు పర్యాటక శాఖ మంత్రి ఆర్కే రోజా మంత్రి రోజా పిలుపు మేరకు నియోజకవర్గం నలుమూలల అన్ని ప్రాంతాలలో పార్టీ శ్రేణులు, ముఖ్య నాయకులు, అభిమానులు పార్టీ 13వ ఆవిర్భావ వేడుకల కు పెద్ద ఎత్తున హాజరయ్యి వైకాపా 13వ ఆవిర్భావ దినోత్సవాన్ని విజయవంతం చేసిన సందర్భంగా కార్యకర్తలకు నాయకులకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమానికి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు సర్వం సిద్ధం:ఆర్డీవో

విశాలాంధ్ర-సూళ్లూరుపేట: సూళ్లూరుపేట డివిజన్ పరిధిలోని 9 మండలాల్లో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేందుకు కట్టుదిట్టమైన చర్యలు తో సర్వం సిద్ధం చేసినట్లు సూళ్లూరుపేట రెవిన్యూ డివిజనల్ ఆఫీసర్ చంద్రముని తెలియజేశారు. సోమవారం జరగనున్న ఎమ్మెల్సీ పట్టభద్రుల ఎన్నికలకు సంబంధించి 25 పోలింగ్ కేంద్రాలను నియామకం జరిపినట్టు 16 గ్రాడ్యుయేటెడ్ తొమ్మిది టీచర్స్ కు పోలింగ్ కేంద్రాలను ఐదు రూట్లు ఏర్పాటు చేయడం జరిగిందనీ వీటికి సంబంధించి ఎన్నికల అధికారులు సిబ్బందికి తగు సూచనలతో పాటు ఎన్నికల సామగ్రిని అందజేయడం జరిగిందన్నారు. ఎన్నికల ప్రత్యేక అధికారిగా ఏఎస్పీ తిరుపతి క్రైమ్ డి హెచ్ విమల కుమారి మాట్లాడుతూ ఎన్నికల అధికారుల సూచనలు మేరకు సూళ్లూరుపేట డివిజన్ స్థాయిలో 9 మండలాలకు ముగ్గురు డిఎస్పి ఆరుగురు ఇన్స్పెక్టర్ తో పాటు 200 మంది పోలీస్ సిబ్బందిని నియమించినట్లు ఆమె వెల్లడించారు. పోలింగ్ కేంద్రాలకు 100 మీటర్ల దూరం వరకు ఇతరులకు ఎటువంటి అనుమతులు లేవు ఎన్నికల ప్రక్రియలో భాగంగా 144 సెక్షన్ అమల్లో ఉంటుందని ఎటువంటి శాంతి పద్ధతులకు విగాథం కలిగించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆమె హెచ్చరించారు. పోలింగ్ కేంద్రాల్లోకి ఎటువంటి ద్రవ పదార్థాలు మొబైల్ ఫోన్లకు అనుమతులు లేవని ఆమె తెలిపారు.

పట్టభద్రులారా బానిసత్వంలోకి జారుకోవద్దు

-డా.యం.ఉమేష్ రావు

విశాలాంధ్ర -శ్రీకాళహస్తి: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి యొక్క అస్తవ్యస్త పరిపాలన కారణంగా చదువుకు తగ్గ ఉద్యోగాలు అందుబాటులో లేకపోవడంతో ఏదో ఒక పనిచేసుకుంటూ తాము అనుకున్న లక్ష్యాలను సాధించుకోలేకపోయిన ఆంధ్రా పట్టభద్రులు మరోసారి వైసిపి బలపరచిన అభ్యర్థులకు ఎమ్మెల్సీ ఎన్నికలలో ఓటు వేసి బానిసత్వంలోకి జారుకోవద్దని తెలుగు నాడు విద్యార్థి సమాఖ్య మాజీ రాష్ట్ర కార్యదర్శి మరియు బిసి వెల్ఫేర్ జెఏసి రాష్ట్ర కార్యదర్శి డా.యం.ఉమేష్ రావు పిలుపునిచ్చారు.ఉపాధ్యాయ శిక్షణ పూర్తి చేసుకున్న లక్షలాది నిరుద్యోగ యువతకు ప్రభుత్వ కొలువులో పనిచేయాలన్న కోరికను చిదిమేసిన జగన్మోహన్ రెడ్డి తన నాలుగేళ్ల పదవీకాలంలో ఒక్క డియస్సీ నోటిఫికేషన్ కూడా జారీ చేయకుండా, ఉపాధ్యాయ నియామకాలనేవి లేకుండా చేసి, చాలీ చాలని జీతాలకు ప్రైవేటు రంగంలో పనిచేసేలా చేసి నిరుద్యోగ ఉపాధ్యాయులను రోడ్డున పడేశాడని ఉమేష్ ఆరోపించారు.ఏపిపియస్సీ ద్వారా భర్తీ చేయబోయే ప్రభుత్వ ఉద్యోగాల వివరాలతో ప్రతీ సంవత్సరం జనవరి ఒకటో తేదీ కల్లా పట్టిక రూపంలో విడుదల చేస్తానన్న 'జాబ్ క్యాలెండర్' ను మాటలకే పరిమితం చేసి, నిరుద్యోగ యువతకు తీరని ద్రోహం చేసిన జగన్మోహన్ రెడ్డికి గుణపాఠం చెప్పేలా రేపు జరగబోయే ఎమ్మెల్సీ ఎన్నికలలో వైసిపి బలపరిచే అభ్యర్థులను ఓడించి, తెలుగుదేశం పార్టీ బలపరిచే అభ్యర్థులను గెలిపించాలని ఉమేష్ విజ్ఞప్తి చేశారు.యువతరానికి లేనిపోని ఆశలు కల్పించి, వారిలో ఉన్న ఉద్యోగ కాంక్షను సొమ్ము చేసుకోవడం ద్వారా అధికార పీఠమెక్కిన జగన్మోహన్ రెడ్డి తన మాయ మాటలతో యువతను మరోమారు మోసం చేసి ఎమ్మెల్సీ ఎన్నికలలో లబ్ధి పొందడానికి చేస్తున్న ప్రయత్నాలను పట్టభద్రులు తిప్పికొట్టాలని ఉమేష్ పిలుపునిచ్చారు.అంగట్లో సరుకులా చూస్తూ పట్టభద్రుల ఓట్లను డబ్బు, మద్యం పంపిణీ చేయడం ద్వారా ప్రలోభ పెట్టి తమ జీవితాలను నాశనం చేసిన జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పడానికి పట్టభద్రులంతా ఒక్కతాటిపైకి వచ్చి తెలుగుదేశం పార్టీ అభ్యర్థులను గెలిపించుకోవాల్సిన అవసరాన్ని గుర్తించాలని ఉమేష్ విజ్ఞప్తి చేశారు.

మిథున్ రెడ్డి గారూ...! చర్చలకు మేము సిద్ధం

-టీడీపీ నేత బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: రాజంపేట పార్లమెంటు సభ్యులు, వైసీపీ నేత పెద్దిరెడ్డి మిథున్ రెడ్డితో తాము చర్చలకు సిద్ధంగా ఉన్నామని తెలుగుదేశం పార్టీ శ్రీకాళహస్తి నియోజకవర్గం బాధ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి స్పష్టం చేశారు. శ్రీకాళహస్తి పట్టణంలోని ఎన్టీ ఆర్ భవన్ లో ఆదివారం ఆయన మీడియాతో మాట్లాడారు. తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ తన యువగళం పాదయాత్రలో అభివృద్ధి గురించి మంత్రి పెద్దిరెడ్డి కుటుంబానికి సవాల్ విసిరితే ప్రజాస్వామ్య బద్ధంగా స్వీకరించకుండా అనుచరులచే విమర్శలు చేయిస్తున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. పాపాల పెద్దిరెడ్డి, పాపాల మిథున్ రెడ్డి అంటే వారిని వ్యక్తిగతంగా దూషించినట్లు కాదని... రాష్ట్రంలో ఉన్న వైసీపీ పరిస్థితిని ఉద్దేశించి నారా లోకేష్ ఆ వ్యాఖ్యలు చేశారన్నారు. నారా లోకేష్ చేసిన సవాల్ కేవలం అభివృద్ధికి సంబంధించినది మాత్రమే అన్నారు. అయితే పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి ఇది అర్థం చేసుకోకుండా నారా లోకేష్ ను, టీడీపీ శ్రేణులను రెచ్చగొట్టే విధంగా వ్యాఖ్యలు చేస్తున్నారన్నారు. ఇది ప్రజాస్వామ్య పద్ధతులకు విరుద్ధమన్నారు. నారా లోకేష్ తన యువగళం పాదయాత్ర మార్గంలో చర్చలకు రావాలని పెద్దిరెడ్డి కుటుంబానికి సవాల్ విసిరితే... మిథున్ రెడ్డి మాత్రం తంబళ్లపల్లెకు రావాలని ప్రతి సవాల్ విసిరడం ఏమిటని ఆయన ప్రశ్నించారు. నారా లోకేష్ యువగళం మార్గం మార్చి తంబళ్లపల్లెకు ఎలా పోతారన్నారు. పాదయాత్ర మార్గంలో అభివృద్ధిపై తాము ఇప్పటికీ చర్చలకు సిద్ధమన్నారు. శాసనమండలి ఎన్నికల నేపథ్యంలో నారా లోకేష్ యువగళం పాదయాత్రకు రెండు రోజులు విరామం ప్రకటించారని ఆ తరువాత పెద్దిరెడ్డి మిథున్ రెడ్డితో తాము చర్చలకు స్వాగతిస్తామన్నారు. చర్చలు ప్రజాస్వామ్యబద్ధంగా సామరస్య పూర్వ కంగా జరగాలే తప్ప ఒకరిపై ఒకరు రెచ్చగొట్టే విధంగా ఉండకూడ దన్నారు. సుమారు నాలుగేళ్ల వైసీపీ పాలనలో వారు చేసిన అభివృద్ధి పనులపై శ్వేత పత్రం విడుదల చేయాలని బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి డిమాండు చేశారు. తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నపుడు వచ్చిన పరిశ్రమలనే తాము తెచ్చినట్లు వైసీపీ నేతలు చెప్పుకోవడం సిగ్గు చేటన్నారు. వైసీపీ హయాంలో ఉమ్మడి చిత్తూరు జిల్లాకు ఏ పరిశ్రమలు తెచ్చారో వివరంగా పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి చెప్పాలన్నారు. అభివృద్ధి గురించి కాకుండా వ్యక్తిగత సవాళ్లు విసురుతూ రెచ్చగొట్టడం మంచిది కాదన్నారు. చర్చలకు వారు సిద్ధమైతే పది మంది అనుచరులతో వారు వస్తే ప్రజాస్వామ్య బద్ధంగా మాట్లాడి వారికి సకల మర్యాదలు చేసి పంపుతామని బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి చెప్పారు. నారా లోకేష్ గురించి వైసీపీ నేతలు అనవసర వ్యాఖ్యలు చేయడం మానుకోవాలని ఆయన హితవు పలికారు. ఉపాధ్యాయులకు రూ.5వేలు, పట్టభద్రులకు రూ.500 వంతున అధికార పార్టీ పంపిణీ చేస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు. శ్రీకాళహస్తి మండలం ఎంపేడులో ఒకే ఇంటి చిరునామాతో 11 దొంగ ఓట్లు ఉన్నట్లు తమ పరిశీలనలో తేలిందన్నారు. శ్రీకాళహస్తి నియోజకవర్గం వ్యాప్తంగా పట్టభద్రులకు సంబంధించి 2వేలకు పైగా దొంగ ఉన్నట్లు ఆయన ఆరోపించారు. ఈ దొంగ ఓట్లపై తాము ఎన్నికల కమిషనుకు ఫిర్యాదు చేస్తున్నట్లు చెప్పారు. ఓటర్లు విజ్ఞతతో ఆలోచించి ఓటు వేయాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గాలి చలపతినాయుడు, సత్రవాడ ప్రవీణ్, రంగినేని చెంచయ్యనాయుడు, రావిళ్ల మునిరాజా నాయుడు, మిన్నల రవి, కంఠా రమేష్, ప్రసాద్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

భాష్యం హైస్కూల్‌లో ఘనంగా గ్రాడ్యుయేషన్ డే వేడుకలు

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : స్థానిక భాష్యం హైస్కూల్‌లో గ్రాడ్యుయేషన్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని శ్రీరామ్ నగర్ కాలనీ నందు గల భాష్యం హైస్కూల్ లో జోనల్ ఇన్చార్జ్ యల్.లక్ష్మణ్ రావు ఆదేశాల మేరకు ప్రిన్సిపాల్ వై. ఉదయ్ కుమార్ ఆధ్వర్యంలో గ్రాడ్యుయేషన్ డే వేడుకలు వేడుకగా జరుపుకున్నారు. స్కిట్ కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ విజయ్ శేఖర్ రెడ్డి, భాష్యం జెడ్‌సిఓ బిందు మాధవి ముఖ్య అతిథిలుగా విచ్చేసి ఈసందర్భంగా పిల్లల్ని ఉద్దేశించి మాట్లాడి వాళ్లకి గ్రాడ్యుయేషన్ సర్టిఫికెట్లు అందజేశారు. ప్రిన్సిపాల్ వై. ఉదయ్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థినీ, విద్యార్థులు అందరూ బాగా చదివి జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా విద్యార్థినీ విద్యార్థులు తమనృత్యంతో అందరినీ అలరిం చారు. ఈ కార్యక్రమంలో విద్యార్థినీ విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర చిత్తూరు జిల్లా

ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేసిన ఎంపీడీవో

విశాలాంధ్ర -పులిచెర్ల-కల్లూరు:-పులిచెర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ కేంద్రాలను ఆదివారం ఎంపీడీవో సుగుణమ్మ తనిఖీ పరిశీలించారు. మండలంలో పట్టభద్రులు 1824 ,ఉపాధ్యాయలు 47 మంది ఉన్నారని అన్నారు. ఎమ్మెల్సీ ఓటర్ల క్యూ లైన్లు ,త్రాగునీటి వసతి, మరుగుదొడ్ల సౌకర్యం, విద్యుత్ సౌకర్యాలను,విభిన్న ప్రతిభావంతులు ర్యాంప్ సౌకర్యాలను పరిశీలించారు. ప్రశాంత వాతావరణంలో పోలింగ్ నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామన్నారు. ఓటు హక్కు వినియోగించుకునే వారు తప్పనిసరిగా ఏదైనా గుర్తింపు కార్డు తీసుకొని రావాలని (ఓటర్ ఐడి కార్డు, ఆధార్ కార్డు, రేషన్ కార్డు, పాస్ పోర్ట్, పట్టాదార్ పాస్ పుస్తకం, ప్రభుత్వ ఉద్యోగులు అయితే ఆ శాఖ సంబంధించిన ఐడీ కార్డులను) గుర్తింపు కార్డుతో వచ్చి ఓటు హక్కును వినియోగించుకోవాలని తెలిపారు. పోలింగ్ కేంద్రం వద్ద వెబ్ కెమెరాలు ఏర్పాటు చేశామని ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు ఎంపీడీవో తెలిపారు. ఎంపీడీవో వెంట పంచాయితీ కార్యదర్శి రమేష్ బాబు, వీఆర్వో సిద్దయ్య, బాలాజీ, పోలీస్ సిబ్బంది వీఆర్ఏలు ఉన్నారు.

ఘనంగా వైసీపీ ఆవిర్భావ దినోత్సవం

విశాలాంధ్ర -పులిచెర్ల-కల్లూరు:- పేద ,మధ్యతరగతి కుటుంబాలకు ఆసరాగా నిలబడేందుకు వైయస్ రాజశేఖర్ రెడ్డి ఆశయాలకు అనుగుణంగా పార్టీని స్థాపించి అధికారంలోకి రావడం ప్రతి కుటుంబానికి అభివృద్ధి,సంక్షేమం అందిస్తున్నారని ఎంపీపీ సురేంద్ర నాథ్ రెడ్డి అన్నారు. పులిచెర్ల మండలం కల్లూరు నాలుగు రోడ్ల కూడలిలో ఆదివారం వైయస్సార్ పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ వైయస్సార్ పార్టీ ఆవిర్భవించి 13వ వసంతంలోకి అడుగుపెట్టిందన్నారు. అర్హులైన వారందరినీ అన్ని విధాలా ఆదుకునేందుకు వైయస్సార్ పార్టీ పనిచేస్తుందని అన్నారు. పార్టీ జెండా ఆవిష్కరించి కేక్ కట్ చేశారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఎస్ ఏ షూకూర్, ఎంపీటీసీ రెడ్డి అహ్మద్, మంజుల మునస్వామి, పోకల చంద్ర, స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ డైరెక్టర్ ఎస్.ఎస్ రెడ్డి ప్రకాష్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నాగరాజ ప్రసాద్, డి ఎల్ డి ఏ చైర్మన్ సంతోష్, సచివాలయాల కన్వీనర్ మురవత్ భాష, వైసిపి నాయకులు నాదముని రెడ్డి, గోవిందరెడ్డి, చంద్రశేఖర్, విరుపాక్షి జయ చంద్ర రెడ్డి,షౌకత్, రాయల్ మోహన్ , సంపంగుల వెంకటరమణ,సాజిద్, దామోదర్ , లక్ష్మయ్య,పోకలగంగయ్య ,శ్రీనివాసులు, చంగల్ రాయులు, ఫయాజ్, షాజహాన్, కలాం, నాగరాజ, న్యాయం తుల్లా, ఆరీఫ్ ,సయ్యద్ బాషా పాల్గొన్నారు.

సుపరిపాలనకు నిదర్శనం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ

విశాలాంధ్ర-కార్వేటినగరం:రాష్ట్రంలో సుపరిపాలనకు నిదర్శనం ఒక్క వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మాత్రమేనని ఎంపీపీ లతబాలాజీ అన్నారు. వైఎస్సార్సీపీ 13వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఆదివారం అన్నూరు వద్ద సర్పంచ్ సుందర్ రాజ్ ఆధ్వర్యంలో, కార్వేటినగరం గాండ్లమిట్ట కూడలి వద్ద భారీ కేక్ లు కట్ చేసి ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో ఎన్నో పార్టీలు, ఎంతో మంది పాలకు వచ్చారని అయితే రాష్ట్ర వ్యాప్తంగా ఇంతటి సుపరిపాలన అందించిన ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డికి మాత్రమే దక్కిందన్నారు. రాజకీయల్లో అన్ని సామాజిక వర్గాలకు సమన్యాం చేసిన ఏకైక ముఖ్యమంత్రి జగనన్న మాత్రమేనని, అలాగే సంక్షేమ పథకాల అమలులో కూడా అన్ని సమాజకవర్గాల వారికి సమన్యాయంగా అందిస్తూ ఆదర్శంగా నిలిచిన ఘనత కూడా సీఎం జగనన్నదేనని అన్నారు. దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్రెడ్డి మరణాంతరం ఏర్పాటు చేసిన వైఎస్సార్సీపీ పార్టీ టీడీపీ హయాంలో ఎన్నో ఒడుదుడుకులకు గురైందని గుర్తు చేశారు. జగన్మోహన్రెడ్డి రాష్ట్ర ప్రజలపై ఉన్న అభిమానంతో పట్టుదలతో ముందుకెళ్లుతూ నేడు రాష్ట్ర ప్రజలను తన గుండెల్లో పెట్టుకుని చూసుకుంటూ తండ్రికి తగ్గ తనయుడని అనిపించుకుంటున్నారని అన్నారు. ఈ క్రమంలో భాగంగా వైఎస్ రాజశేఖర్రెడ్డి చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళ్లు అర్పించారు. అలాగే ఈ కార్యక్రమంలో మండల పార్టీ కన్వీనర్ ధనంజయ వర్మ. పొన్నుస్వామి,మురగయ్య,నాయకులు సభ్యులు పురంధర్, అంకయ్య తదితరులు పాల్గొన్నారు.

గంగమ్మ తల్లిని దర్శించుకున్న ఎమ్మెల్యే

విశాలాంధ్ర-పలమనేరు: రూరల్ మండలంలోని మారుమూరు గ్రామంలో ఆదివారం జరుగుతున్న శ్రీ బాట గంగమ్మ దేవిని పలమనేరు నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ వెంకటే గౌడ దర్శించుకోవడం జరిగింది. ఎమ్మెల్యే కు వైయస్సార్ సిపి నాయకులు శాలవా కప్పి పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట సర్పంచుల సంఘం అధ్యక్షుడువిశ్వనాథరెడ్డి, అమర్నాథ్ రెడ్డి, వైస్ ఎంపీపీ గజేంద్ర, తదితరులు పాల్గొన్నారు.

బైరెడ్డిపల్లి లో సినీ యాక్టర్ మన్యం కృష్ణ

విశాలాంధ్ర - బైరెడ్డిపల్లి: బైరెడ్డిపల్లి లో గంగమ్మ జాతర సందర్భంగా సినీ యాక్టర్ మన్యం కృష్ణ బైరెడ్డిపల్లి గ్రామ దేవత అయిన బాట గంగమ్మను దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయనకు బైరెడ్డిపల్లి లోని స్థానికులు కండువా కప్పి పూలమాలవేసి అమ్మవారి దర్శనార్థం అర్చకులచే పూజలు నిర్వహించి సినీ యాక్టర్ ఎం.కృష్ణకు తీర్థప్రసాదాలు అందజేశారు. అదేవిధంగా మండలం లోని యువకులు ఆయన వద్దకు అధిక సంఖ్యలో సంఖ్యలో ఆటోగ్రాఫ్ మరియు సెల్ఫీ ఫొటోస్ మొదలైన కార్యక్రమాలు నిర్వహించారు.సినీ యాక్టర్ కృష్ణ మాట్లాడుతూ హీరోగా నటించిన సినిమాలు చూసి నన్ను ఆదరిస్తారని కోరుకున్నారు మహతి ఫౌండేషన్ సహాయక మేనేజర్ మాట్లాడుతూ హీరో కృష్ణ నటించిన రెండు చిత్రాలు చాలా అద్భుతంగా ఉన్నాయని మన జిల్లాలో ఒక హీరోగా ఉండి కొనసాగడం మాకెంతో సంతోషంగా ఉందని ఆయన ముందు తెలియజేశారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు మహతి ఫౌండేషన్ సహాయక మేనేజర్ శ్రీనివాసులు సినీ యాక్టర్ కిషోర్. డాన్స్ మాస్టర్ సుబ్బు. జి.సి.పల్లి సుబ్రహ్మణ్యం ఆలపల్లి సుబ్బు. బురిశెట్టిపల్లి చలపతి మరియు మండలంలోని సినీ అభిమానులు అధిక సంఖ్యలో హాజరయ్యారు.

ఘనంగా వైయస్సార్సీపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర-ఐరాల: వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ 13వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు పూతలపట్టు మండల కేంద్రంలో ఆదివారం వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పూతలపట్టు ఎమ్మెల్యే ఎమ్మెస్ బాబు పాల్గొని భారీ కేక్ ను కట్ చేసి విద్యార్థులకు, అభిమానులకు పంచిపెట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ లో తండ్రి రాజశేఖర్ రెడ్డి ఆశయం కోసం 2011లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని వైయస్ జగన్మోహన్ రెడ్డి ఏర్పాటు చేశాడని 13 సంవత్సరాలుగా రాష్ట్రంలో పార్టీని అభివృద్ధి బాటలోనడిపిస్తూ ముఖ్యమంత్రి హోదాలో ప్రజలకు సంక్షేమ పథకాలు అందిస్తూ ప్రజలు మనల్ని పొందుతున్న వ్యక్తి మన జగన్మోహన్ రెడ్డి అని కొనియాడారు ఈ కార్యక్రమంలో .వైసీపీ సీనియర్ నాయకులు తలుపులపల్లి బాబురెడ్డి. వైస్ ఎంపీపీ ద్వారక నాథ రెడ్డి,రాజారత్నం రెడ్డి. సర్పంచ్ ఎమ్మెస్ మణి. సింగల్ విండో అధ్యక్షులు దొరస్వామి రెడ్డి.మండల సచివాలయాలు కన్వీనర్ సుధాకర్ రెడ్డి. వ్యవసాయ సలహా మండల అధ్యక్షులు కోదండ రెడ్డి .నాయకులు అమర్నాథ్ రెడ్డి. నిరంజన్ రెడ్డి. సుధాకర్ రెడ్డి. బాలాజీ. నవీన్ రెడ్డి. నాగరాజు .షణ్ముగం.వెంకటరమణారెడ్డి. త్యాగరాజులు. తదితరులు పాల్గొన్నారు

నేడే ఎమ్మెల్సీ పోలింగ్-సర్వం సిద్ధం చేసిన యంత్రాంగం

విశాలాంధ్ర- చిత్తూరు: ఉమ్మడి ప్రకాశం నెల్లూరు చిత్తూరు పట్టభద్రులు ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ నియోజకవర్గాలకు సోమవారం పోలింగ్ జరగనున్నది, ఇందుకు అధికార యంత్రం అని ఏర్పాట్లు పూర్తి చేసింది. ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు పోలింగ్ కొనసాగుతున్నది. దీనికి సంబంధించి మెటీరియల్ తో పాటు సిబ్బంది ఆదివారం నాడే తమ కేటాయించిన పోలింగ్ కేంద్రాలకు తరలి వెళ్లారు. ఉమ్మడి ప్రకాశం నెల్లూరు చిత్తూరు జిల్లాల పరిధిలోని ఆర్డీవో కార్యాలయం నుంచి ఎన్నికలు సామాగ్రిని భారీ బందోబస్తు మధ్య పోలింగ్ కేంద్రాలకు తరలించారు. ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద 144 సెక్షన్ తో పాటు ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేయనున్నారు. సమస్యాత్మక కేంద్రాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ప్రత్యేక పోలీస్ బలగాలను మోహరించినన్నారు. అన్ని పోలింగ్ కేంద్రాలను లైవ్ టెలికాస్ట్ ద్వారా అనుసంధానం చేసి జిల్లా కేంద్రం నుంచి అధికారులు పర్యవేక్షిస్తారు. ప్రకాశం నెల్లూరు చిత్తూరు పట్టభద్రుల ఎమ్మెల్సీ నియోజకవర్గానికి 22 మంది అభ్యర్థులు ఎన్నికల బరిలో ఉండగా, ఉపాధ్యాయ స్థానానికి ఎనిమిది మంది పోటీ పడుతున్నారు. ఓటర్ల మద్దతు కోసం స్థానిక నేతలు సతవిధాల ప్రయత్నం చేశారు. అధికార పార్టీ ఏకంగా ఎమ్మెల్యేలను రంగంలోకి దించింది. తూర్పు రాయలసీమ నియోజకవర్గ ఉపాధ్యాయ స్థానానికి పోటీపడుతున్న చంద్రశేఖర్ రెడ్డిని వైపిసి బలపరుస్తుండగా రమణారెడ్డికి టిడిపి మద్దతునిస్తుంది, యుటిఎఫ్ తరపున పోటీ చేస్తున్న బాబు రెడ్డికి మరో ప్రధాన ఉపాధ్యాయ సంఘం అయినా ఎస్ టి యు మద్దతునిచ్చింది. మరో ఐదు మంది అభ్యర్థులు స్వతంత్రులుగా పోటీ చేస్తున్నారు. తూర్పు రాయలసీమ పట్టభద్రుల నియోజకవర్గానికి మొత్తం 22 మంది అభ్యర్థులు ఎన్నికల బరిలో నిలిచారు. ఇందులో తెలుగుదేశం పార్టీ తరఫున పోటీ చేస్తున్న కంచర్ల శ్రీకాంత్ చాలాకాలంగా క్షేత్రస్థాయిలో పర్యటనలు చేస్తూ ఓటర్ల మద్దతు కోరుతూ ప్రచారం చేశారు. స్థానిక టిడిపి నేతలు కూడా ఆయన పక్షాన పెద్ద ఎత్తున ప్రచారాలు నిర్వహించారు. యు టి ఎఫ్ ,ఎస్ టి యు ఉమ్మడి అభ్యర్థిగా వెంకటేశ్వర్ రెడ్డి బరిలో నిలవగా ఆయనకు పల సంఘాలతో పాటు వామపక్షాలు కూడా మద్దతు ప్రకటించాయి. వైసీపీ తరఫున బరిలో దిగిన శ్యాం ప్రసాద్ రెడ్డి తరఫున వైసీపీ ఎమ్మెల్యేలు ఇతర నేతలు ప్రచారం ముమ్మరంగా చేశారు.

జిల్లాలో 69 పోలింగ్ కేంద్రాల ఏర్పాటు

విశాలాంధ్ర -చిత్తూరు: తూర్పు రాయలసీమ పట్టభద్రుల ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ నియోజకవర్గాలకు సోమవారం జగనన్న ఎన్నికల కోసం 69 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు జిల్లా కలెక్టర్ హరి నారాయణ ఒక ప్రకటన తెలిపారు. ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద కట్టుదిట్టమైన ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. ఓటర్లు నిర్భయంగా తమ ఓటు హక్కు వినియోగించుకోవాలని తెలిపారు. సోమవారం ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ కొనసాగుతుందని వివరించారు. చిత్తూరు జిల్లాలోపట్టభద్రుల ఓటర్లు 54,152 మంది ఉండగా అందులోపురుషులు 35,189 మంది,మహిళలు 18,960 మంది,ఇతరులు ముగ్గురు ఉన్నట్లు తెలిపారు. ఉపాధ్యాయ నియోజకవర్గంలో 3887 మంది ఓటర్లు ఉండగా, అందులో 2,3 41 మంది పురుషులు, 1546 మంది మహిళల ఉన్నట్లు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 69 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయగాఅందులో 41 సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలు గా గుర్తించమన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద 144 సెక్షన్ తో పాటు భారీ బందోబస్తు ఏర్పాటు చేసినట్లు వివరించారు. 7 పోలింగ్ కేంద్రాల్లో అత్యంత సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలుగా గుర్తించామని ఈ ప్రాంతాల్లో భారీ బందోబస్తు ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. జిల్లాలో 99శాతం ఓటర్ స్లిప్ ల పంపిణీ పూర్తి చేసినట్లు పేర్కొన్నారు. జిల్లాలో ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందని ఓటర్లు నిర్భయంగా తమ ఓటు హక్కు వినియోగించుకోవాలని తెలిపారు.

ఎమ్మెల్సీ ఎన్నికల ఏర్పాట్లు సర్వం సిద్ధం :తాహశీల్దార్

విశాలాంధ్ర-ఐరాల: 13వ తేదీ సోమవారం జరగనున్న ప్రకాశం/నెల్లూరు/చిత్తూరు పట్టభద్రుల, ఉపాధ్యాయుల నియోజకవర్గ శాసన మండలి ఎన్నికల పోలింగ్ కేంద్రం జిల్లా ఉన్నత పరిషత్ పాఠశాల ఐరాల నందు ఏర్పాట్లు పూర్తి అయ్యాయని, ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా చర్యలు చేపట్టామని తాహసిల్దార్ సుశీల, ఎంపీడీవో నిర్మలాదేవి తెలిపారు. ఐరాల మండలంలో పట్టభద్రులు 1916, ఉపాధ్యాయులు 131 మంది ఓటర్లు ఉన్నారని అన్నారు. ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు పోలింగ్ జరుగుతుందని అన్నారు. పట్టభద్రులు, ఉపాధ్యాయులు పోలింగ్ కేంద్రానికి వచ్చేటప్పుడు ఎమ్మెల్సీ ఓటు స్లిప్ తో పాటు , ఓటరు కార్డు/ఆధార్/డ్రైవింగ్ లైసెన్స్/పాన్ కార్డు ఏదో ఒకటి గుర్తింపు కార్డు ఖచ్చితంగా తీసుకొని రావాలని తెలిపారు. పోలింగ్ కేంద్రానికి సెల్ ఫోన్లు, పెన్, ఎలక్ట్రానిక్ పరికరాలకు అనుమతి లేదని తెలిపారు. పోలింగ్ పరిసర ప్రాంతాలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. మండలంలోని పట్టబద్రులు, ఉపాధ్యాయులు ప్రతి ఒక్కరూ తమ ఓటును వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వీఆర్వోలు, వీఆర్ఏ లు మరియు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సవాల్‌కు మేం సిద్ధం- చర్చకు మీరు సిద్ధమా

పెద్దిరెడ్డి వ్యాఖ్యల పై స్పందించిన మాజీ మంత్రి అమర్

విశాలాంధ్ర-పలమనేరు:జిల్లాలో జరిగిన అభివృద్ధిపై తాము ఎప్పుడైనా చర్చకు సిద్ధమంటూ మాజీ మంత్రి అమరనాథ రెడ్డి మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి కు సవాల్ విసిరారు. వైకాపా ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా పంచాయతీరాజ్ శాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి చేసిన వ్యాఖ్యలపై ఆయన స్పందించారు. యువనేత నారా లోకేష్ మరియు తనపై చేసిన వ్యాఖ్యలను ఖండించారు. నారా లోకేష్ చేసినతప్పుడు సమాచారం ఇచ్చి తానే మాట్లాడిస్తున్నానని అనడం విడ్డూరంగా ఉందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు సోమశేఖర్ గౌడ్, ప్రతాప్ రెడ్డి, రవి తదితరులు పాల్గొన్నారు.

వైసిపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర-పలమనేరు:వైయస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ 13వ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు సందర్భంగా ఆదివారం పలమనేరు పట్టణంలోని ఎమ్మెల్యే కార్యాలయంలో స్వర్గీయ డా.వైయస్ ఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి పూజలు చేపట్టారు. అనంతరం పలమనేరు నియోజకవర్గం ఎమ్మెల్యే డాక్టర్ వెంకటే గౌడ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులతో కలిసి సంబరాలు జరుపుకోవడం జరిగిందనారు.ఎలాంటి స్వలాభం లేకుండా కేవలం ప్రజా సమస్యలపై పోరాటమే లక్ష్యంగా మహానేత ఆశయ సాధనలో భాగంగా 2011 మార్చి 12న వైఎస్ జగన్ మోహన్ రెడ్డి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ని ప్రారంభించారు. నాటి నుంచి నేటి వరకూ ఎలాంటి కుట్రలు కుతంత్రాలు లేకుండా ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ పవిత్ర మురళీకృష్ణ,ఏఎంసీ చైర్మన్ హేమంత్ కుమార్ రెడ్డి, టౌన్ కన్వీనర్ ఎస్ కే ఎన్ జాఫర్, మాజీ టౌన్ కన్వీనర్ మండి సుధా, మున్సిపల్ వైస్ చైర్మన్లు కిరణ్, చాన్బా కమల్, నాగరాజ్, హేమంత్,గంగమ్మ గుడి చైర్మన్ నరేష్, ప్రసాద్ రెడ్డి, శ్యామ్, కోదండ రామయ్య,హైదర్, షబ్బీర్,బిఆర్సి కుమార్,జగ్గా, శ్యాంసుందర్ రాజ్,నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారం కోసమే ఉద్యమాల శరణ్యం

విశాలాంధ్ర-పలమనేరు: రాష్ట్రంలో ఉన్న 9 లక్షల మంది ఉద్యోగ ఉపాధ్యాయులు 4 లక్షల మంది పెన్షనర్లు న్యాయమైన న్యాయమైన డిమాండ్ల పరిష్కార విషయంలో ప్రభుత్వం అమలు పరుస్తున్న విధానం దురదృష్టకరమైందని సమస్యల సాధన కోసం ఉద్యమాలు చేపట్టవలసిన సమయం ఆసన్నమైందని రిటైర్డ్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి. గురు రాజారావు అన్నారు.స్థానిక ఎన్జీవో హెూమ్ లో జరిగిన రిటైర్డ్ ఉద్యోగుల సంఘం పలమనేరు నియోజకవర్గం కార్యవర్గ సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొని ఆయన మాట్లాడుతూ చట్టబద్ధంగా దశాబ్దాలుగాఉన్న పద్ధతి కాదని ప్రతినెల 1వ తేదీ జీతాలు పెన్షనర్లకు ఇవ్వకుండా ఇబ్బంది పెట్టే పరిస్థితికి ప్రభుత్వం దిగజారిందని అన్నారు. 11వ పిఆర్సి అరియర్స్ ఏప్రిల్ 20 20 నుండి డిసెంబర్ 2021 మధ్య కాలానికి చెల్లించవలసిన బకాయిలు ఎప్పుడు చెల్లిస్తారో తెలియని పరిస్థితి ఉందని దానికి తోడు పెండింగ్ డి ఏ ల పై ప్రభుత్వం ఇచ్చిన జీవోలు జులై 2018 జనవరి 2019 జులై 2019 నేటికీ అమలు కు నోచుకోనందున ఉద్యోగులకు పెన్షనర్లకు తీవ్ర నష్టం జరుగుతుందనిఆవేదన వ్యక్తం చేశారు.ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ పథకానికి ప్రతి ఉద్యోగి పెన్షనరు రూ 225 రూ 300 ప్రకారం ప్రతి నెల కోట్లాది రూపాయలు ప్రభుత్వ ఖజానాకు జమ చేస్తున్నారని తెలిపారు.కానీ కార్పొరేట్ వైద్యశాలల యాజమాన్యం ప్రభుత్వం అందించిన హెల్త్ కార్డులను ఏమాత్రం ఖాతరు చేయడం లేదని ప్రభుత్వ అధికారులకు ఫిర్యాదు చేసిన ప్రయోజనం శూన్యమని ఆవేదన వ్యక్తం చేస్తూ ఈ విషయమై రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చర్యలు తీసుకోవాలని కోరారు. రియంబర్స్మెంట్ పథకం కింద వైద్యము చేయించుకున్న పెన్షనర్లకు చెల్లించవలసిన లక్షలాది రూపాయలు ప్రభుత్వం విడుదల చేయలేదని తెలిపారు. పెన్షనర్లు తమ లైఫ్ సర్టిఫికెట్లను మార్చి 20వ తేదీలోగా సంబంధిత సబ్ ట్రెజరీ అధికారులకు సమర్పించాలని అట్లా సమర్పించని పక్షంలో పెన్షన్ నిలుపుదల చేస్తారని తెలిపారు.ఈ కార్యక్రమంలోగురు స్వామి నాయుడు, జ్ఞానేశ్వర్,కృష్ణమూర్తి,సయ్యద్ గౌస్,బాలసుబ్రమణ్యం, అక్బర్ బాషా, వినాయకం, భాస్కరుడు,మాలతి, శైలాకుమారి,యమున, లక్ష్మీదేవి, సుబ్రహ్మణ్యం, సరస్వతమ్మ, నాగరత్నమ్మ,సాంబయ్య, చక్రపాణి శెట్టి,తదితరులు పాల్గొన్నారు.

హైవే పనులను అడ్డుకున్న గ్రామస్తులు

గుడికి ముందున్న దారే కావాలంటూ ధర్నా

విశాలాంధ్ర - వి. కోట: సుమారు 300 సంవత్సరాలుగా వెలుతున్న ఎల్లమాంబ దేవాలయానికి ఎక్స్ప్రెస్ హైవే అడ్డు వస్తోందని గుడికి ముందున్న దారే కావాలంటూ సుమారు వంద మంది మండలం మీదుగా వెళుతున్న మైసూర్ - చెన్నై ఎక్స్ప్రెస్ హైవే పనులను నిలిపివేసి ధర్నా చేపట్టారు. వివరాల్లోకి వెళితే మండలంలోని జవునిపల్లి పంచాయతీ కేంద్రానికి ఆనుకొని మైసూర్ - చెన్నై ఎక్స్ప్రెస్ హైవే పనులు జరుగుతున్నాయి. అయితే గ్రామానికి కూత వేటు దూరంలో ఉన్న గ్రామ దేవత సుమారు 300 వందల సంవత్సరాల క్రితం నిర్మించిన ఎల్లమాంబ ఆలయానికి గ్రామానికి మధ్య రహదారి రావ డంతో పనులు జరుగుతున్నాయి. అయితే గుడికి ముందున్న పాత దారే కావాలంటూ కోరుతున్న గ్రామస్తులు రోడ్డు కింద అండర్ బ్రిడ్జి నిర్మించాలని పట్టు బడుతున్నారు. అయితే గ్రామానికి గుడికి కాస్త దూరంలోని మరో గ్రామం చెరువు ముందర టూరు కు వెళ్లే దారికి ఫ్లై ఓవర్ బ్రిడ్జి నిర్మాణం చేపట్టడంతో పాటు అదే బ్రిడ్జి నుండి గుడి వరకు తారు రోడ్డు నిర్మించి ఇస్తామని రోడ్డు కాంట్రాక్టర్ చెప్పారు. అయితే మాకు తర తరాలుగా వెళుతున్న దారే కాలంటూ ఆదివారం ధర్నా చేపట్టారు.

ఘనంగా వైఎస్సార్సీపీ ఆవిర్భావ వేడుకలు

విశాలాంధ్ర-చిత్తూరు: బంగారుపాళ్యం మండలంలోని బోడబండ్ల పంచాయితీ నందు వైయస్సార్ సిపి ఆవిర్భవించి12 ఏళ్ళు పూర్తి చరసుకుని 13వ సంవత్సరంలోకి అడుగెడుతున్న సందర్భంగా స్థానిక పూతలపట్టు శాసనసభ సభ్యులు ఎం. ఎస్. బాబు గారి ఆధ్వర్యంలో ఘనంగా బోడబండ్ల పంచాయతీ నందు ఘనంగా సంబరాలు చేసుకొన్నారు. ముందుగా కీర్తిశేషులు వైఎస్ రాజశేఖర్ రెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి, ఘన అర్పించి, పార్టీ జెండా ఎగురవేశారు. అనంతరం ఎమ్మెల్యే ఎం ఎస్ బాబు కేక్ కట్ చేసి కార్యకర్తలకు పంచిపెట్టారు. 2024లో రెండవసారి జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రి చేయడమే ప్రధాన లక్ష్యమని, ఇందుకు అందరూ కష్టపడి పని చేయాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఎంఎస్ బాబు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల జడ్పిటిసి సోమశేఖర్, మండల పార్టీ కన్వీనర్ రామచంద్రారెడ్డి,వైస్ ఎంపీపీ శిరీష్ రెడ్డి,మండల కో ఆప్షన్ మెంబర్ ఫిరోజ్ అహ్మద్, (అన్ను),మండల మార్కెట్ కమిటీ చైర్మన్ నారే సోమశేఖర్, రాష్ట్ర వడ్డెర కార్పొరేషన్ డైరెక్టర్ మొగిలీశ్వర్, బోడబండ్ల ఎంపిటిసి హరి, మండల వైయస్సార్ సీపీ నాయకులు శరత్ రెడ్డి, ప్రభు నాయుడు, జిల్లా సేవాదళ్ అధ్యక్షులు కిషోర్ కుమార్ రెడ్డి,జిల్లా యూత్ వైస్ ప్రెసిడెంట్ కొత్తపల్లి మహేంద్ర, రాగి మానుపెంట సర్పంచ్ తోట శ్రీహరి, మండల బిసి సెల్ అధ్యక్షులు డాబా దొరస్వామి, తుంబకుప్పం యువ నాయకులు మంజునాథ్, ఎస్సీ సెల్ మండల నాయకులు మునీంద్ర ,శేఖర్, విజయ్,రమణ, ధరణి ,నవీన్ ,కృష్ణమూర్తి, ప్రభాకర్, భాస్కర్, రవి, వైయస్సార్సీపి, నాయకులు, కార్యకర్తలు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాల వద్ద పకడ్బందీ ఏర్పాట్లు:తహసీల్దార్

విశాలాంధ్ర - రామకుప్పం : నేడు జరగనున్న పట్టభద్రుల మరియు ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ ఎన్నికలకు ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మండల కేంద్రంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో మూడు పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని ఉదయం ఎనిమిది గంటల నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు ఓటర్లకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా పకడ్బందీగా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందని తెలిపారు ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఎన్నికలు ప్రశాంత వాతావరణం లో నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఆయన తెలిపారు.

రాజశేఖర్ దీక్షితులు సేవలు ప్రశంసనీయం

విశాలాంధ్ర -పులిచెర్ల-కల్లూరు: ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సమైక్య ఉమ్మడి చిత్తూరు జిల్లాల సంఘ అభివృద్ధికి పులిచెర్ల మండల కన్వీనర్ రాజశేఖర్ దీక్షితులు అందిస్తున్న సేవలు ప్రశంసనీయమని జిల్లా అధ్యక్షులు శ్రీనివాసులు, ప్రధాన కార్యదర్శి సంజీవ ,పవన్ కుమార్ శర్మ ,కోశాధికారి నవీన్ కుమార్ అన్నారు. ఈ మేరకు వారు రాజశేఖర్ దీక్షితులకు ప్రశంసా పత్రం అందజేశారు. ఈ సందర్భంగా రాజశేఖర్ దీక్షితులు మాట్లాడుతూ సంఘ అభివృద్ధికి మరింత సహకారం అందిస్తానని అన్నారు.

అన్నదాన కార్యక్రమం

విశాలాంధ్ర - రామకుప్పం : జేపీ వెల్నెస్ ఫౌండేషన్ అధినేత జయప్రకాష్ ఆధ్వర్యంలో పేదలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించి నిరుపేదలకు రెండు పూటల భోజన సదుపాయం కల్పించాలనినే సదుద్దేశం తో 54 రోజులుగా శాంతిపురం మండల కేంద్రంలో రోజుకు సుమారు 500 నుండి 600 మంది నిరుపేదలకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేసి వారి ఆకలిని తీర్చుతున్న జయప్రకాష్ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా ఆదివారం ఆయన మాట్లాడుతూ నిరుపేద కుటుంబాలకు నాణ్యమైన భోజనం అందించి వారికి కడుపు నిండా అన్నం పెట్టడం నా కర్తవ్యం గా భావిస్తున్నానని ఆ భగవంతుడి ఆశీస్సులతో పేద ప్రజలకు తనవంతు సహాయ సహకారాలు అందించేందుకు ముందుంటానని అదేవిధంగా ఇకపైన రామకుప్పం మండల కేంద్రంలో అన్నదాన కార్యక్రమాన్ని కొనసాగించడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు.

స్పందన కార్యక్రమం రద్దు: కలెక్టర్

విశాలాంధ్ర-చిత్తూరు: ప్రకాశం -నెల్లూరు- చిత్తూరు పట్టభద్రుల ఉపాధ్యాయుల నియోజకవర్గ ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో మార్చి 13న జిల్లా సచివాలయంలో జరుగు స్పందన కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు, ఈ విషయాన్ని గమ నించి జిల్లా నలు మూలల నుండి తమ సమస్యల పరిష్కారం నిమిత్తం జిల్లా కేంద్రానికి వ్యయ ప్రయాసలకు ఓర్చి అర్జీదారులు రావద్దని జిల్లా కలెక్టర్ యం.హరినారాయణన్ ఆదివారం ఒకప్రకటనలో తెలిపారు.

ఎమ్మెల్సీ ఎన్నికలకు ఏర్పాట్లు పూర్తి

విశాలాంధ్ర-పాకాల : ఎమ్మెల్సీ స్థానాల కోసం సోమవారం పాకాల పట్టణంలో జరగనున్న పోలింగ్ నకు అధికారులు ఏర్పాట్లు పూర్తి చేశారు. ప్రకాశం, నెల్లూరు , చిత్తూరు జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గం మరియు ఉపాధ్యాయుల నియోజకవర్గం ఎమ్మెల్సీ స్థానాల ఎన్నికలకోసం పట్టణంలోని ఎన్విఎన్ ప్రాథమిక పాఠశాలలో పోలింగ్ బూత్ లను ఏర్పాటు చేశారు. సోమవారం ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు పోలింగ్ జరగనుంది. ఎన్నికలు నిష్పక్షపాతంగా ప్రశాంతంగా జరగడం కోసం పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసినట్లు సి. ఐ. రాజశేఖర్ తెలిపారు. ఎవరైనా ఎన్నికల నియమావళి అతిక్రమించి శాంతిభద్రతలకు విఘాతం కలిగించేలా ప్రవర్తిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.

రిక్రియేషన్ క్లబ్ వార్షిక సర్వసభ్య సమావేశం

విశాలాంధ్ర-పలమనేరు: స్థానిక రిక్రియేషన్ క్లబ్ నందు ఆదివారం రిక్రియేషన్ క్లబ్ అధ్యక్షులు మోహన్, సెక్రటరీ ప్రభాకర్, మరియు కోశాధికారి రాజా గణేష్ పాలకవర్గ సభ్యుల ఆధ్వర్యంలో సమావేశం జరిగింది. ఇందులో ప్రధానంగా క్లబ్ ఆదాయ వేయాల వివరాలు అద్దెలు బాకీల వివరాలు చర్చించడం జరిగిందన్నారు. అనంతరం నూతన రూములు ఏర్పాటు కోసం ప్రతిపాదించి నిర్ణయం తీసుకోవడం జరిగిందన్నారు. ఇకమీదట నూతన సభ్యులను చేర్చుకోరాదని నిర్ణయించడమైనదని తెలిపారు. ఈ కార్యక్రమంలో రిక్రియేషన్ క్లబ్ పాలకవర్గ సభ్యులు మరియు రిక్రియేషన్ క్లబ్ సాధారణ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

నేడు స్పందన కార్యక్రమం రద్దు: కలెక్టర్

విశాలాంధ్ర -చిత్తూరు: ప్రకాశం నెల్లూరు చిత్తూరు పట్టభద్రుల ఉపాధ్యాయుల నియోజకవర్గ ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో మార్చి 13న జిల్లా సచివాలయంలో జరుగు స్పందన కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ హరి నారాయణ ఒక ప్రకటనలో తెలిపారు .ఈ విషయాన్ని గమ నించి జిల్లా నలు మూలల నుండి తమ సమస్యల పరిష్కారం నిమిత్తం జిల్లా కేంద్రానికి వ్యయ ప్రయాసలకు ఓర్చి అర్జీదారులు రావద్దని జిల్లా కలెక్టర్ ఆదివారం ఒకప్రకటన ద్వారా తెలిపారు.

విశాలాంధ్ర
తిరుపతి జిల్లా

ఎన్నికల నిర్వహణకు ఏర్పాట్లు పూర్తి:కలెక్టర్

విశాలాంధ్ర-తిరుపతి: ఎమ్మెల్సీ పట్టబద్రుల, ఉపాధ్యాయ నియోజకవర్గ ఎన్నికల పోలింగ్ ప్రక్రియకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసి, జిల్లాలోని జిల్లాలోని 4 రెవెన్యూ డివిజన్ కేంద్రాల నుండి పోలింగ్ సామాగ్రి పంపిణీ పూర్తి చేసినట్లు , నిర్భయంగా ఓటు హక్కు వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ కె.వెంకటరమణా రెడ్డి అన్నారు. ఆదివారం ఉదయం స్థానిక శ్రీపద్మావతి మహిళా డిగ్రీ మరియు పిజి కళాశాల బ్లాక్ 1 లో పోలింగ్ సామాగ్రి పంపిణీ విధానం పరిశీలించి జాగ్రత్తలు సూచించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పి.ఓ., ఎపిఒలు, ఇతర పోలింగ్ సిబ్బంది డిస్ట్రిబ్యూషన్ సెంటర్ లో చెక్ లిస్టు జాగ్రత్తగా మేరకు సరిచూసుకోవాలి బ్యాలెట్ బ్యాక్స్ పేపర్ సీఎల్ , బ్యాలెట్ పేపర్ సీరియల్ నెంబర్లు ఇప్పటికే పూర్తిగా పరిశీలించి అయిన తప్పనిసరి ప్రతి సీరియల్ చెక్ చేసుకోవాలి , పి.ఓ.డైరీ. , పోలింగ్ నిర్వహణలో పూరించాల్సిన ఫారమ్స్ , ఓటరు వేలికి వేయనున్న గుర్తింపు ఇంక్ , ఓటరు ఓటు వేయడానికి వైలెట్ స్కెచ్ పెన్ , వంటివి తీసుకు వెళ్ళాలని , పోలింగ్ విధులు కేటాయించిన వారు నేటి రాత్రి పోలింగ్ కేంద్రాల్లో బసచేయాలని సూచించారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో వెబ్ క్యాస్టింగ్ ఏర్పాటు, ప్రతి పోలింగ్ కేంద్రాన్ని రాష్ట్ర ఎన్నికల అధికారి, రిటర్నింగ్ అధికారి ,జిల్లా ఎన్నికల అధికారి వీక్షించే విధంగా ఏర్పాటు కలెక్టరేట్ లో కంట్రోల్ రూమ్ కు అనుసంధానం చేశామని అన్నారు. ఎ.ఎస్.డి.లిస్టు పి.ఓ.లవద్ద అందుబాటులో వుంది ఓటింగ్ సమయంలో వారి గుర్తింపు ఆధారాలు క్షుణ్ణంగా పరిశీలించి అనుమతించాలన్నారు. బ్యాలెట్ కౌంటర్ పేపర్ లో సంతకంతో వీరి వేలిముద్రలు తప్పనిసరి అన్నారు. పోలింగ్ అనతరం బ్యాలెట్ సీలింగ్ ఏజెంట్ల సమక్షంలో పూర్తిచేసి సంబందిత డివిజన్ కేంద్రం మధ్యంతర స్ట్రాంగ్ రూమ్ పి.ఓ., ఎపిఒ లు పి.ఓ. డైరీ, ఇతర ఫారమ్స్ అప్పజెప్పాల్సి ఉంటుందని వివరించారు. ఆపై పోలిస్ బందోబస్త్ తో , ఏజెంట్ల కూడా బ్యాలెట్ బాక్సుల చిత్తూరు ప్రధాన స్ట్రాంగ్ రూమ్ కు తరలించడం జరుగుతుందని తెలిపారు. ప్రతి పోలింగ్ కేంద్రానికి మైక్రో అబ్జర్వర్లు ఏర్పాటు, వారు పోలింగ్ రోజు రిపోర్ట్ ఎన్నికల పరిశీలకులకు అందిస్తారని తెలిపారు.జిల్లా కలెక్టర్ పర్యటనలో తిరుపతి రెవెన్యూ డివిజనల్ అధికారి కనకనరసా రెడ్డి, నగరపాలక అసిస్టెంట్ కమిషనర్ పోలింగ్ సునీత , శిక్షణ కు నియమించిన రిటైర్ జెసి చంద్రమౌళి , విధులు కేటాయించిన పిఓ., ఎపిఒలు, పోలింగ్ సిబ్బంది , అధికారులు వున్నారు.

ఎన్నికలు సజావుగా సాగిద్దాం:డిఎస్పీ

విశాలాంధ్ర - బుచ్చినాయుడు కండ్రిగ : పట్టభద్రులు ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల నిబంధన నియమావళిని పాటిస్తూ ఎన్నికలను సజావుగా జరిపించుటకు పోలీస్ సిబ్బంది సిద్ధంగా ఉండాలని ఎన్నికల పరిశీలన డి.ఎస్.పి నాగసుబ్బన్న పేర్కొన్నారు మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ లో ఆదివారం ఎస్సై మంజునాథ రెడ్డి ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు, ఈ సందర్భంగా తో మాట్లాడుతూ, పోలింగ్ కేంద్రం వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా, ఎన్నికలు జరుగు ప్రాంతంలో ఇరువైపుల పరిశీలిస్తూ ఎన్నికల నిబంధనలను సజావుగా జరిగే విధంగా నియమ నిబంధనలతో వ్యవహరించాలన్నారు, ఓటు వేయడానికి విద్యావంతులు, మేధావులు, హాజరుకానున్నారు, భారీ బందోబస్తు మధ్య ఎన్నికలు జరిగే విధంగా చూసుకోవాలని కోరారు.

దివ్యాంగులకు సేవలందించడం అభినందనీయం

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : హెల్పింగ్ హాండ్స్ సంస్థ గత 135 నెలలుగా దివ్యాంగులకు సేవలందించడం అభిలషణీయమని న్యాయవాది గుమ్మల్ల రాజేశ్వరరావు కొనియాడారు. పట్టణంలోని హెల్పింగ్ హాండ్స్ సంస్థ సేవా కార్యక్రమంలో భాగంగా ఆదివారం 135 వ నెల సేవా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమమునకు ముఖ్యఅతిథిగా ప్రముఖ న్యాయవాది గుమ్మల్ల రాజేశ్వరరావు విచ్చేసి మాట్లాడుతూ సంస్థ అధినేత మునీర్ భాష దివ్యాంగులకు 135 నెలలుగా సేవలందించడం. ఇలాంటి సంస్థ మన శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలో ఉండడం, అందులో మేము పాల్గొనడం చాలా సంతోషంగా ఉందన్నారు. దివ్యాంగులు కూడా ఏ విషయంలో తీసిపోరని, మీరు ఆత్మస్థైర్యంతో, గట్టి నమ్మకంతో ఉన్నట్లయితే మన మునీర్ భాష మీకు ఉపాధి కల్పిస్తారని ఈ సందర్భంగా తెలియజేశారు. కావున మీరు కూడా సహకరించి అభివృద్ధి చెందాలని దివ్యాంగులను కోరారు. ఈ కార్యక్రమంలో సంస్థ వ్యవస్థాపకులు మునీర్ భాషా తో పాటు, సంస్థ సభ్యులు గరికపాటి రమేష్ బాబు, కొల్లూరు హరినాయుడు, బాబా ఫరీద్, మల్లేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

చలో విజయవాడ కార్యక్రమాన్ని జయప్రదం చేయండి

విశాలాంధ్ర-తిరుపతి: మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు స్కూల్ స్లీపర్స్ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఏఐటియుసి ఆధ్వర్యంలో ఈనెల 17వ తేదీన చలో విజయవాడ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఏఐటియుసి జిల్లా సహాయ కార్యదర్శి కే నాగరాణి పిలుపునిచ్చారు.రాష్ట్రవ్యాప్తంగా మధ్యాహ్న భోజన కార్మికులు స్కూల్ స్వీపర్లు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని బైరాగి పట్టెడ ఏఐటియుసి జిల్లా కార్యాలయంలో మధ్యాహ్న భోజన కార్మికులు స్కూల్ స్లిపర్స్ యూనియన్ల ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో మధ్యాహ్న భోజన కార్మిక సంఘం యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి కె నాగరాణీ. స్కూల్ స్లీపర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి లాజరస్ లు మాట్లాడుతూ రాష్ట్రంలో కార్మికులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని మధ్యాహ్న భోజన కార్మికుల కు విద్యార్థుల మెనూ చార్జీలు పెరుగుతున్న ధరలకు అనుగుణంగా 30 రూపాయలకు పెంచాలని .గ్యాస్ ను ఉచితంగా ప్రభుత్వం సరఫరా చేయాలని. అలాగే స్కూల్ స్లిపర్స్ కు 30 నెలలుగా జీతాలు పెండింగ్ లో ఉన్నాయని వాటిని వెంటనే విడుదల చేయాలని. కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి. నెలకు పదివేల రూపాయలు జీతం ఇచ్చేలా చూడాలని. అందరికీ గుర్తింపు కార్డులు ఇవ్వాలని రిటైర్మెంట్ బెనిఫిట్స్ కల్పించాలని ఈఎస్ఐ-పిఎస్ సౌకర్యం కల్పించాలని. వారు కోరారు. ఇంకా ఈ సమావేశంలో మధ్యాహ్న భోజన కార్మిక సంఘం జిల్లా అధ్యక్షురాలు రాజేశ్వరి బుజ్జి సరస్వతి మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

పట్టభద్ర, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణకు పోలీస్ శాఖ సమాయత్తం:ఎస్పీ

విశాలాంధ్ర-తిరుపతి: జిల్లాలో ఉపాధ్యాయ, పట్టభద్ర, శాసన మండలి ఎన్నికలు సజావుగా, ప్రశాంతమైన వాతావరణంలో జరిగేల పటిష్టమైన చర్యలు తీసుకున్నామన్నారు. ఓటర్లు స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. ఆదివారం నాడు శ్రీ పద్మావతి మహిళా డిగ్రీ కళాశాల యందు పట్టభద్ర,ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల విధులు నిర్వర్తించే పోలీస్ శాఖ సిబ్బంది, అధికార యంత్రాంగానికి జిల్లా ఎస్పీ పరమేశ్వర రెడ్డి దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ పీ. పరమేశ్వర రెడ్డి మాట్లాడుతూ ఆదివారం మధ్యాహ్నం నుండి సోమవారం సాయంత్రం ఎన్నికల ప్రక్రియ పూర్తి అయ్యేంతవరకు వరకు పోలీస్ వారికీ కేటాయించిన పోలింగ్ బూత్‌లు పూర్తిగా మన అధీనంలోనే ఉండాలని పోలింగ్ బూత్ వద్ద విధులు నిర్వర్తించే సిబ్బందికి బాధ్యతలను వివరించారు. ఎన్నికల నిభందనలు ప్రతి ఒక్కరూ పాటించాలని, ఎన్నికల నిభందనలు ఉల్లఘించినట్లు తమ దృష్టికి వస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. శాసన మండలి ఎన్నికలు ప్రశాంతంగా, స్వేచ్చాయుత పోలింగ్ జరిగేలా పటిష్ట పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేసామని రాజకీయ పక్షాల నాయకులు, ఓటర్లు ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు సజావుగా జరగడానికి సహకరించాలని కోరారు. ఎన్నికల సందర్భంగా ఎవరైనా రెచ్చగొట్టే విధంగా వాక్యలు చేయడం, కవ్వింపు చర్యలకు పాల్పడటం వంటివి చేయరాదన్నారు. ఎన్నికల నియమావళికి విరుద్ధంగా సోషల్ మీడియా నందు పోస్టులు చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. జిల్లా వ్యాప్తంగా 138 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయి అందులో 9 అత్యంత సమస్యాత్మకమైన కేంద్రాలు 66 సమస్యాత్మకమైన కేంద్రాలు 78 సాధారణ పోలింగ్ కేంద్రాలుగా ఎన్నికల సంఘం వారు గుర్తించి ఆదేశాలు ఇవ్వడం జరిగింది. ఎన్నికల సంఘం వారు మనకు ఇచ్చిన ఎన్నికల విధులను సక్రమంగా, సమర్థవంతంగా నిర్వర్తించి, విజయవంతంగా పూర్తి చేసి పోలీస్ శాఖకు మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకు వస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. అనంతరం స్ట్రాంగ్ రూమ్, పోలింగ్ బ్యాలేట్స్ లను తనిఖీ చేసారు.ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీలు వెంకట్రావు అడ్మిన్, లక్ష్మీనారాయణ ఏఆర్, డిఎస్పి లు సురేంద్ర రెడ్డి ఎస్బి, నరసప్ప వెస్ట్, కాటమరాజు, విజయ్ శేఖర్ ట్రాఫిక్, మురళీకృష్ణ ఈస్ట్, రవీంద్రారెడ్డి, నందకిషోర్ ఏఆర్, సిఐలు, ఆర్ఐలు మరియు ఎన్నికల విధులు నిర్వర్తించే పోలీసు సిబ్బంది హాజరయ్యారు.

భూమి పూజలో పాల్గొన్న మస్తాన్ యాదవ్

విశాలాంధ్ర -వెంకటగిరి: నెల్లూరు జిల్లాలోని గొలగమూడి రోడ్డు,కొండాయపాలెం దగ్గర నూతనంగా నిర్మిస్తున్న యాదవ భవనానికి ఆదివారం భూమి పూజ కార్యక్రమం జరిగింది. ఈ భూమి పూజ కార్యక్రమానికి జిల్లా యాదవ అతిరథ మహారథులతో కలిసి పాల్గొన్న వెంకటగిరి నియోజక వర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు డాక్టర్ బొలిగల మస్తాన్ యాదవ్ ఛైర్మెన్ తలకాయల చిన్న మస్తాన్‌తోపాటు ఈ భూమి పూజ కార్యక్రమానికి వెంకటగిరి నియోజకవర్గ యాదవులు పాల్గొన్నారు.

ఎంపీ కార్యాలయంలో ఘనంగా పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర-తిరుపతి: వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భగా తిరుపతి ఎంపీ మద్దిల గురుమూర్తి కార్యాలయంలో ఘనంగా సంబరాలు చేసుకొన్నారు. ముందుగా వైఎస్సార్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించిన ఎంపీ గురుమూర్తి పార్టీ జెండా ఎగురవేశారు. అనంతరం కేకు కట్ చేసి కార్యకర్తలకు పంచిపెట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుట్రలు, కుతంత్రాలకు ఎదురొడ్డి రాజన్న రాజ్యమే లక్ష్యంగా ప్రజా సంక్షేమం కోసం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఉద్భవించిందని సంక్షేమ పాలన అందిస్తూ ప్రతిపక్షాల కుట్రలను, సవాళ్ళని అదిగమిస్తూ బడుగు బలహీన వర్గాలకి రాజ్యాధికారం కల్పిస్తూ నేటితో 12 వసంతాలు పూర్తి చేసుకొని 13వ వసంతం లోకి అడుగెడుతున్న సందర్భంగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జగన్మోహన్ రెడ్డి గారికి మరియు పార్టీ నాయకులకు,కార్యకర్తలకు శుభకాంక్షలు తెలియజేసారు. మరో 30 సంవత్సరాలపాటు ఇదే సంక్షేమ పాలన కొనసాగాలని ఆకాంక్షిస్తున్న అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు జై జగన్ నినాదాలతో హోరెత్తించారు.

చెన్నైకు గ్రావెల్ తరలింపు కొండంత.... బిల్లులలో నమోదు గోరంత

సత్యవేడులో అడ్డు అదుపు లేకుండా యదేచ్ఛగా గ్రావెల్ దోపిడి

విశాలాంధ్ర- సత్యవేడు: సత్యవేడులో గ్రావెల్ తరలింపు అడ్డు అదుపు లేకుండా పోతోంది.యదేచ్ఛగా తమిళనాడుకు గ్రావెల్ తరలింపు కొనసాగుతోంది. తమిళనాడుకు సరిహద్దు ప్రాంతంగా ఉండడం వల్ల ఇక్కడ సహజ వనరుల దోపిడీ విచ్చలడిగా మారడం పట్ల సర్వత్ర ఆందోళన నెలకొంటుంది.గ్రావెల్ తవ్వకాలు,తరలింపులో గనులు భూగర్భ శాఖ నిబంధనలకు వారి యజమానులు తూట్లు పొడుస్తున్నారు. మండలంలోని పలు ప్రాంతాల నుంచి లక్షలాది క్యూబిక్ మీటర్ల గ్రావెల్ తరలింపు కొండంతగా కనిపిస్తున్న సీనరేజ్ బిల్లులో మాత్రం సంబంధిత ఏజెన్సీ గోరంత (స్వల్ప పరిమాణం) నమోదు చేయడం పలు అనుమానాలకు తావిస్తోంది.ప్రధానంగా మండల పరిధిలోని కన్నవరం గ్రామానికి సమీపంలో రెండు గ్రావెల్ క్వారీలు,ఏఎం పురం నుంచి ఒక క్వారీ,వానెల్లూరు గ్రామం నుంచి మరొక క్వారీ నుంచి గ్రావెల్ తమిళనాడుకు తరలిస్తున్నారు.ఈ నేపథ్యంలో కన్నవరం గ్రామంలో సర్వే నెంబరు 386/4 లో 0.809 హెక్టార్లు 5000 క్యూబిక్ మీటర్ల మేర గ్రావెల్ తవ్వి తరలించాల్సి ఉంది.అలాగే 395/5 లో 0.404 హెక్టాలలో పదివేల క్యూబిక్ మీటర్ల మేర గ్రావెల్ తరలించడానికి జిల్లా మైన్స్ శాఖ అధికారులు అనుమతులు ఇచ్చారు.దీంతోపాటు వానెల్లూరు గ్రామం నుంచి సర్వే నెంబరు 101/2, 5,6, లో గ్రావెల్ తీయడానికి అధికారులు అనుమతులు ఇవ్వడం జరిగింది.ఇంతకాలం గ్రావెల్ తరలింపులో సీనరేజ్ సొమ్ము సక్రమంగా రావడం లేదని ప్రభుత్వం వీటిని సక్రమంగా పర్యవేక్షించి రాబట్టడానికి రాఘవ కన్స్ట్రక్షన్ ప్రైవేటు ఏజెన్సీకి అప్పగించింది.అయితే సంబంధిత ఏజెన్సీ కూడా గ్రావెల్ క్వారీ యాజమాన్యాలతో లాలూచీ పడటం వల్ల ప్రభుత్వానికి రావలసిన సీనరేజ్ సొమ్ముకు గండి పడుతుందన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి.ఒక్కొక్క క్వారీ నుంచి రేయంపగళ్ళు గ్రావెల్ను ట్రిప్పర్లు ద్వారా తమిళనాడుకు తరలిస్తున్నారు.ఈ క్రమంలో అధిక భాగం 12 టైర్ల టప్పర్ల ద్వారా చెన్నైకు గ్రావెల్ తరలింపు జరుగుతోంది.అయితే 12 టైర్ల ట్రిప్పలలో దాదాపు 22క్యూబిక్ మీటర్ల మేరా గ్రావెల్ తరలిస్తున్న సంబంధిత రాఘవ కన్స్ట్రక్షన్ జారీ చేస్తున్నా రవాణా సీనరేజ్ బిల్లులో మాత్రం 9 క్యూబిక్ మీటర్లు(సిబిఎం) నమోదు చేయడంలో అంతరమేమిటో బోధపడడం లేదు. దీంతో భారీ స్థాయిలో గ్రావెల్ క్వారీల నుంచి ప్రభుత్వానికి అందాల్సిన సీనరేజ్ సొమ్ముకు గండిపడుతుందన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి.పైగా ఈ ప్రాంతంలో గ్రావెల్ తరలింపు దొంగలు దొంగలు ఊర్లు పంచుకున్న చందాగా మారుతుంది.పైగా ప్రతిరోజు ఒక్కొక్క క్వారీ నుంచి 75 నుంచి 100 ట్రిప్పర్లు రేయంపగళ్ళు తమిళనాడుకు గ్రావెల్ తరలించడం వల్ల జిల్లా మైన్స్ శాఖ అనుమతులు ఇచ్చిన గ్రావెల్ పరిమాణం మించి రెట్టింపు స్థాయిలో గ్రావెల్ తవ్వేసి తమిళనాడుకు ఇష్టారాజ్యంగా తరలిస్తూ ఉండటం వల్ల లక్షల రూపాయల సొమ్ము క్వారీ యాజమాన్యాల జేబులో చేరుతున్నాయి.ముఖ్యంగా గ్రావెల్ తరలింపులో సీనరేజ్ సొమ్ము సక్రమంగా రావాలన్న ఉద్దేశంతో ఎన్టీఆర్ జిల్లా మైన్స్ అండ్ జియాలజీ డైరెక్టర్ వారు రాఘవ కన్స్ట్రక్షన్ ప్రైవేట్ లిమిటెడ్ ఏజెన్సీకి అప్పగించిన ప్రయోజనం లేకుండా పోయింది.రాఘవ కన్స్ట్రక్షన్ ఏజెన్సీ సంబంధిత గ్రావెల్ క్వారీ యాజమాన్యాలతో కుమ్మక్కు కావడం వల్లే ఈ పరిస్థితి నెలకొంటున్నట్లు ఆరోపణలు పెద్ద ఎత్తున వినిపిస్తున్నాయి.సత్యవేడు ప్రాంతంలో సహజ వనరులు దోపిడీ విచ్చలవిడిగా కొనసాగుతున్న సంబంధిత జిల్లా అధికారులు దీనిపై ప్రేక్షక పాత్ర వహించడంపై సర్వత్ర విమర్శలు వెల్లువెతుతున్నాయి.దీంతో గ్రావెల్ ట్రిప్పర్లు చెన్నై ప్రాంతానికి హైస్పీడ్తో పరుగులు తీస్తున్నాయి.ఓవర్ లోడ్ గ్రావెల్ తరలింపు వల్ల రోడ్లు కూడా ధ్వంసం అవుతుంది.ఇప్పటికే అలిమేలు మంగాపురం,జడేరి, అల్లప్పగుంట మార్గాల్లో తారురోడ్డుకు వేసిన కంకర లేచిపోయి అడుగుపెట్టలేని దుస్థితి నెలకొంది.కనీసం ద్విచక్ర వాహనం వెళ్లాలన్న వీలుకాకుండా పోతున్నట్టు పలురు వాహన దారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రోడ్డు ధ్వంసం అవుతున్న పంచాయతీరాజ్,ఆర్అండ్బి శాఖ అధికారులు పట్టించుకోకుండా పోవడంపై విమర్శలు లేకపోలేదు.ఇప్పటికైనా సంబంధిత జిల్లా అధికారులు దీనిపై స్పందించి సత్యవేడు ప్రాంతంలో కొనసాగుతున్న సహజ వనరులు దోపిడీ అరికట్టడానికి తగు చర్యలు తీసుకోవడంతో పాటు గ్రావెల్ తరలింపులో పరిమాణానికి సంబంధించి చోటు చేసుకుంటున్న బిల్లుల మోసాలను అరికట్టాల్సి ఉంది.

ఘనంగా అంకమ్మ తిరణాలు

విశాలాంధ్ర-వెంకటగిరి: 13 వార్డులో ఆనందపురంలో వెలిసిన అంకమ్మ దేవత తిరునాళ్ళు అంగరంగ వైభవంగా జరిగింది గుడి చైర్మన్ చల్ల శివ ఆధ్వర్యంలో తిరునాళ్ళ మహోత్సవం జరిగింది.దానిలో 14 వార్డు కౌన్సిలర్ ఆరీ.శంకరయ్య పాల్గొన్నారు.గుడి డైరెక్టర్లు మల్లవత్తు.చెంచయ్య , శ్రీహరికోట.నారాయణ ,నూకల బాలాజీ ,గనకల .మధు నేల .మనోజ్ కుమార్ ,కురుగొండ్ల దొరస్వామి నాయుడు, గొడవల.గురవా గుడి పూజారి పాల్గొన్నారు. కార్యక్రమంలో అమ్మవారిని దర్శించుకున్న భక్తులందరికీ ధన్యవాదాలు తెలిపారు.

రోజా నాయకత్వంలో సమావేశం

విశాలాంధ్ర-పుత్తూరు టౌన్: పుత్తూరు మండల పరిధిలోని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక వ్యవహారాల, యువజన సర్వీసుల మరియు క్రీడా శాఖ మంత్రి శ్రీమతి ఆర్.కె.రోజా నేతృత్వంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థి శ్యాం ప్రసాద్ రెడ్డి మద్దతుగా నగరి నియోజకవర్గ పరిధిలోని పుత్తూరు రూరల్ మరియు పుత్తూరు మున్సిపాలిటీ సంబంధించిన వైఎస్ఆర్సిపి ముఖ్య నాయకులు ప్రజాప్రతినిధులు కార్యకర్తలు మరియు అభిమానులతో శనివారం సమావేశం నిర్వహించారు నగరిలోని మంత్రి కార్యాలయం లో జరిగిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ ప్రజా సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్. జగన్మోహన్ రెడ్డి ఆశయాలకు అనుగుణంగా పనిచేస్తున్న శ్యాంప్రసాద్ రెడ్డి గెలిపించాలని కోరారు. మన రాష్ట్ర ముఖ్య మంత్రివర్యులు ఎంపిక చేసిన గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థి పి.శ్యాం ప్రసాద్ రెడ్డి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పుత్తూరు మున్సిపాలిటీ మరియు మండలం లోని ఎంపీపీ, మునిసిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ లు, వైస్ ఎంపీపీలు, ఎంపీటీసీలు, సర్పంచులు, కౌన్సిలర్స్, రాష్ట్ర డైరెక్టర్లు, మరియు బోర్డు చైర్మన్లు, వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మసీదులో డాక్టర్ అబ్రార్ హమీద్ రబ్బాని ప్రార్ధనలు

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : హజరత్, అల్లమా మౌలానా డాక్టర్ అబ్రార్ హమీద్ రబ్బాని మసీదులో మత ప్రార్ధనలు చేసి ఇస్లాం గురించి, ఖురాన్ హితబోధ చేశారు. శుక్రవారం మధ్యాహ్నం దర్గాకు అనుబంధమైన మసీదులో హజరత్, అల్లమా మౌలానా డాక్టర్ అబ్రార్ హమీద్ రబ్బాని సబ్ విచ్చేసి బయాన్ అంటే ఉపన్యాసం ఇచ్చారు. ఉత్తరప్రదేశ్ నుంచి ఈయన తెలంగాణ, తమిళనాడు, ఆంధ్ర ప్రదేశ్ లలో పర్యటించి ఇస్లాం గురించి ఖురాన్ హితబోధన చేశారు. తదుపరి దర్గాలో దర్శించుకుని దువా చేశారు. అనంతరం అన్నదానం చేపట్టారు. ఈ కార్యక్రమంలో దర్గా పీఠాధిపతి సయ్యద్ నిర్వాహకులు సయ్యద్ బాబా ఫరీద్, మహమ్మద్ అన్సర్, కాలేశా, దర్గా కమిటీ సభ్యులు గుమ్మల్ల రాజేశ్వరరావు, జమురు బాదుషా, ప్రొఫెసర్ జమీల్, అబ్దుల్లా వి.మనోజ్ పి భావజాన్, పి రహీం ఖాన్, మహమ్మద్ యాకూబ్ వీరందరి సహాయ సహకారాలతో పై కార్యక్రమంలో సజావుగా సాగి భక్తులకు ఎటువంటి ఆటకం లేకుండా ఏర్పాట్లు చేశారు. వీరందరికీ మన దర్గా స్వామి తరఫున కృతజ్ఞతలు తెలుపుతూ, అల్లాహ్ వలి అయిన దర్గా స్వామి ఆశీస్సులు వీరందరిపై ఎల్లప్పుడూ కలిగి ఉండాలని, వీరందరూ ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని మనస్ఫూర్తిగా ప్రార్థించారు. దర్గా స్వామి యొక్క ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఆ భగవంతుడి కృపాకటాక్షములు ఉండాలని కోరుకున్నారు.

పేదల అభివృద్ధి కోసం సంక్షేమ పథకాలు

విశాలాంధ్ర- సత్యవేడు: నిరుపేదల ఆర్థిక అభివృద్ధి కోసం ప్రభుత్వం వివిధ సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నట్లు తిరుపతి జిల్లా సత్యవేడు వైఎస్ ఆర్సిపి మండల కన్వీనర్ సుశీల్ కుమార్ రెడ్డి చెప్పారు.ఆదివారం వైయస్ఆర్సీపీ 12 వసంతాలు పూర్తిచేసుకుని 13వ ఏటా అడుగు పెడుతున్న నేపథ్యంలో వైఎస్ఆర్సిపి నాయకులు పలువురు స్థానిక పార్టీ కార్యాలయంలో వైఎస్ఆర్సిపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ముఖ్య అతిథులుగా సురుటుపల్లి ఆలయ చైర్మన్ ఏవీఎం బాలాజీ రెడ్డి, సింగిల్ విండో అధ్యక్షులు నిరంజన్ రెడ్డి, వైఎస్ఆర్సిపి మండల నాయకులు,మాస్టర్ స్కూల్ అధినేత చంద్రశేఖర్ రెడ్డి, సచివాలయ మండల కన్వీనర్ సోమశేఖర్, బెల్ట్ రమేష్ తదితరులు హాజరయ్యారు.ఈ సందర్భంగా వైఎస్ఆర్సిపి మండల కన్వీనర్ సుశీల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ సంక్షేమ పథకాలు అమలులో దేశంలోనే ఆంధ్రప్రదేశ్ అగ్రగామిగా ఉందన్నారు. పార్టీ ఐక్యత కోసం ప్రతి ఒక్కరూ ఏకతాటిపై పనిచేసి వైఎస్ఆర్సిపి పార్టీని మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందన్నారు.తదనంతరం వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తల సమక్షంలో మండల వైఎస్ఆర్సిపి కన్వీనర్ సుశీల్ కుమార్ రెడ్డి కేక్ కట్ చేసి పార్టీ ఆవిర్భావ సంబరాలు జరుపుకున్నారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ మండల సలహా సంఘం చైర్మన్ శ్యాం ప్రసాద్ రెడ్డి,ఆసుపత్రి సలహా సంఘం సభ్యులు గోవింద్ స్వామి, మండల పరిషత్ కో ఆప్షన్ సభ్యురాలు మస్తానమ్మ, ఎంపిటిసి బాలయ్య, సర్పంచులు రూబెన్,రవి రెడ్డి, వైఎస్ఆర్సిపి నాయకులు రమణ,గురుప్రసాద్,సుధాకర్ రాజు, మోహన్, ధనశేఖర్,శ్రీధర్ రెడ్డి సురేష్ కుమార్,రాబిన్, ముని కుమార్ సచివాలయ కన్వీనర్ పలని,మనోజ్ఞకుమార్ తదితరులు పాల్గొన్నారు.

గంజాయి స్మగ్లర్‌లు అరెస్టు

విశాలాంధ్ర- సూళ్లూరుపేట: గంజాయి అక్రమంగా రవాణా చేస్తున్న అంతరాష్ట్ర గంజాయి దొంగలను పోలీసులు పట్టుకున్నారు. తిరుపతి జిల్లా ఎస్పీ పరమేశ్వర్ రెడ్డి ఆదేశాల మేరకు నాయుడుపేట డిఎస్పి రాజగోపాల్ రెడ్డి పర్యవేక్షణలో పేట సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్ రెడ్డి, సులూరుపేట ఎస్సై రవి బాబు, ఎం జ్ఞాన శేఖరు ,తడ ఎస్సై పి. శ్రీనివాసులు రెడ్డి, శ్రీహరికోట ఎస్సై ఎం .మనోజ్ కుమార్ తమ సిబ్బందితో కాపు కాసి సులూరుపేట లోని రైల్వే స్టేషన్ రోడ్ లోని పోస్ట్ ఆఫీస్ వద్ద 24 కేజీల గంజాయి (సుమారు 3 మూడు లక్షల 84 వేల రూపాయలు విలువచేసే) తోపాటు 8సెల్ ఫోన్లు స్వాధీన పరచుకున్నట్లు డిఎస్పి రాజగోపాల్ రెడ్డి సులూరుపేట పోలీస్స్టేషన్లో ఏర్పాటుచేసిన ఏవిలేకరుల సమావేశంలో తెలిపారు. అల్లూరి సీతారామరాజు జిల్లాకు చెందిన మహమ్మద్ బరీద్, సహారా బార్ సాదిక్ ,తమిళనాడు రాష్ట్రం చంగల్ పట్టుకి చెందిన మారియప్పన్, పులియన్ తోపు చెందిన కన్మణి, ఏ. రమణి, తురై పాకం పాకానికి చెందిన మనీ మేఘాలై, శివకుమార్ ను పోలీసులు అదుపులో తీసుకున్నట్లు డిఎస్పి తెలిపారు. ఈ అంతరాష్ట్ర గంజాయి స్మగ్లర్లను పట్టుకోవడంలో ప్రతిభ కనబరిచిన సూళ్లూరుపేట శ్రీ వెంకటేశ్వర్ రెడ్డి, ఎస్సై రవి బాబు, జ్ఞాన శేఖర్, తడ ఎస్సై శ్రీనివాసరెడ్డి, శ్రీహరికోట ఎస్సై మనోజ్ కుమార్ ను పోలీసులు కే. చంద్రయ్య, ఎస్. సీనయ్య, కె. కృష్ణ ,ఎస్. గిరి బాబు, జె. రజిని, బి. అంకమ్మ లను డిఎస్పి అభినందించారు. వీరికి త్వరలోనే క్రైమ్ మీటింగ్లో రివార్డులు కూడా అందజేస్తామన్నారు. అక్రమంగా గంజాయి రవాణా చేస్తే వారిపై పీడియాట్ నమోదు చేస్తామని డిఎస్పి హెచ్చరించారు.

ముత్యాలమ్మ జాతరను విజయవంతం చేస్తాం :ఈవో

విశాలాంధ్ర-చిల్లకూరు: తిరుపతి జిల్లా, చిల్లకూరు మండలం తూర్పు కనుపూరులో , ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా ఉగాది ముందు వచ్చే మంగళవారం ప్రారంభమై శుక్రవారం వరకూ జరగనున్న శ్రీ ముత్యాలమ్మ జాతర విజయవంతంగా జరిపేందుకు అన్ని ప్రభుత్వ శాఖల అధికారుల సమన్వయంతో , సహకారంతో జాతర జరిగే నాలుగు రోజులలో మన రాష్ట్రం నుండే కాకుండా తెలంగాణ, తమిళనాడు, కర్ణాటక రాష్ట్రంలనుండి రానున్న 7 నుండి 8లక్షల భక్త జనులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందని ఆలయ కార్యనిర్వహణాధికారి కొమ్మలపూడి నవీన్ కుమార్ ఆదివారం ముత్యాలమ్మ ఆలయ సన్నిధిలో జరిపిన విలేకరుల సమావేశంలో ప్రకటించారు. జాతరలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూసేందుకు గూడూరు ఆర్డీవో కిరణ్ కుమార్, డిఎస్పీ సూర్యనారాయణ రెడ్డి ల నాయకత్వం లో పక్కా ప్రణాళిక తో పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేసామన్నారు. జాతరలో ముత్యలమ్మను , పోలేరమ్మను దర్శించుకునే భక్తులకు ఎండ తీవ్రత లేకుండా ఉండటం కోసం చలువ పందిళ్ళు, పటిష్టమైన క్యూలైన్లు, ఉచిత ప్రసాదం, త్రాగునీరు, దాతల సహకారం తో ఉచిత మజ్జిగ ప్యాకెట్లు అందచేస్తామన్నారు. ప్రజాప్రతినిధుల, అదికారుల, భక్తుల, ప్రజల సహకారంతో ముత్యాలమ్మ అమ్మవారి జాతర ను విజయవంతం చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ సమావేశంలో ఆలయ పూజారులు శివప్రసాద్, ఛాకిరి రమణయ్య, ఆలయ సిబ్బంది సురేంద్ర తదితరులు పాల్గొన్నారు.

తెలుగు భాష ప్రావీణ్యత పై పరీక్ష

విశాలాంధ్ర- తిరుపతి: శ్రీ శుభకృత్ ఉగాది సందర్భంగా ఆదివారం ఉదయం నెహ్రూ నగరపాలక ఉన్నత పాఠశాల కేంద్రంలో తెలుగు భాషోద్యమ సమితి బడిపిల్లలకు తెలుగు భాషా ప్రావీణ్యత గురించి ప్రత్యేక పరీక్ష నిర్వహించింది.నగరంలోని తి. తి. దేవస్థానం, నగరపాలక, ప్రభుత్వ పాఠశాలల నుంచి 187 మంది విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని పరీక్ష రాశారు. ఇందులో విజేతలైన బాలబాలికలకు ఈ నెల 19 వ తేదిన జరిపే ఉగాది ఉత్సవంలో ప్రతిభ పురస్కారాలు అందజేస్తామని సమితి ప్రధాన కార్యదర్శిటెంకాయల దామోదరం ప్రకటించారు. పురాణాలు, పద్యాలు, జాతీయాలు, సామెతలు, పొడుపు కథలు, కవులు, రచయితలు వంటి వివిధ అంశాల్లో బడిపిల్లల స్థాయిని,ప్రావీణ్యత తెలియడం కోసంప్రత్యేకంగా ఈ పరీక్ష నిర్వహించామని కార్యక్రమం సమన్వయ కర్త డా. తమటం రామచంద్రా రెడ్డి అన్నారు. కార్యక్రమం నిర్వహణలో సమితి కార్యవర్గ సభ్యులు టి నరసింహులు, డా. వి. కృష్ణవేణి, వాకాప్రసాద్, పేరూరు బాలసుబ్రహ్మణ్యం,బొందు రామచంద్రా రెడ్డి,ఎం. చంద్రారెడ్డి, జె. రమేష్,సోము రవికుమార్, మోహన మునిసిద్దారెడ్డి జయదేవ్ తదితరులు పాల్గొన్నారు.